RNI NO: APBIL/2015/67544

సువార్త

SUVAARTHA

సమగ్ర రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక వార్తపత్రిక

యూపీ ఎన్నికల్లో బీజేపీదే విజయం.. సర్వే అంచనా

(సువార్త ప్రతినిధి): ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027లో జరగనుండగా ఇప్పటినుంచే రాజకీయ వేడి మొదలైంది. న్యూస్ లీడర్ లైవ్- మాట్రిజ్ న్యూస్ కమ్యూనికేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం.. యూపీలో మళ్లీ బీజేపీనే అధికారంలోకి వస్తుందని అంచనా వేసింది. మొత్తం 403 స్థానాలకు గానూ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 267 స్థానాలు, సమాజ్‌వాదీంకాంగ్రెస్ కూటమి 132 స్థానాలు గెలుచుకుంటాయని సర్వే పేర్కొంది. వెస్ట్రన్ యూపీ, అవధ్, బుందేల్‌ఖండ్, పూర్వాంచల్ రీజియన్లలోనూ బీజేపీ స్పష్టమైన ఆధిక్యం సాధిస్తుందని అంచనా వేసింది.

ఎల్నినో ముప్పు.. తాగునీటిపై అప్రమత్తత అవసరం: మంత్రి సీతక్క

(సువార్త ప్రతినిధి): రాబోయే రోజుల్లో ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించేందుకు మండలాల వారీగా త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, సింగూరు ప్రాజెక్టు నీటి నిర్వహణకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున ఉపాధి హామీ పనులను పెంచాలని సూచించారు.

సంపుటి :11 సంచిక :46, సంపాదకులు: Ch.I ప్రశాంత్ కుమార్ సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 4 వరకు 2026 పేజీలు:8, వెల:రూ.5/.

పారిశ్రామికవేత్తలతో లోకేశ్ వరుస భేటీలు..

ఏపీలో ప్రాజెక్టులు పెట్టాలని ఆహ్వానం

అహ్మదాబాద్,(సువార్త ప్రతినిధి): అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేశ్ వరుసగా సమావేశాలు అవుతున్నారు. టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతాతో భేటీ అయిన మంత్రి... క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏపీని ఎంపిక చేసుకోవాలని ఆహ్వానించారు. ఏపీలో సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టుల అవకాశాలను అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు ఏపీని పరిగణించాలన్నారు. 2030 నాటికి 10 గిగావాట్ల రెన్యూవబుల్ సామర్థ్యం లక్ష్యంతో ఇక్కడ పని చేయాలని మంత్రి కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టోరెంట్ చైర్మన్ సమీర్ మెహతా తెలిపారు.

వెల్‌స్పన్ గ్రూప్ సీఈవోతో..

వెల్‌స్పన్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. కాకినాడలో వెల్‌స్పన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ప్రతిపాదించారు. విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని వెల్‌స్పన్‌కు ఆహ్వానంపలికారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. కర్నూలు, కడపలో 100 మెగావాట్ల సౌర ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని.. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని నితిన్ జైన్ తెలిపారు.




గోకుల్ ఆగ్రో చైర్మన్‌తో భేటీ

గోకుల్ ఆగ్రో చైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో మంత్రి సమావేశమై.. నెల్లూరులో పామాయిల్, సోయాబీన్ రిఫైనరీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణపట్నంలో 1,400 టన్నుల సామర్థ్యంతో రిఫైనరీ నిర్వహిస్తున్నామని.. దక్షిణాది మార్కెట్ల కోసం విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని గోకుల్ ఆగ్రో పేర్కొంది.

టైర్ల తయారీ యూనిట్‌పై చిరిపాల్ గ్రూప్ ఎండీతో...

అలాగే, చిరిపాల్ గ్రూప్ ఎండీ బ్రిజ్ మోహన్‌తో కూడా మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. విశాఖలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ పెట్టుబడులకు అనుకూలమని చెప్పారు. టైర్ల తయారీ యూనిట్‌పై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చిరిపాల్ గ్రూప్ హామీ ఇచ్చింది.

మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు ప్రోత్సహించడమే మా ప్రభుత్వ లక్ష్యం: పెమ్మసాని



విజయవాడ,(సువార్త ప్రతినిధి): మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. మహిళల ఉత్పత్తులకు ఆర్థిక సహకారం, మార్కెట్ లింకేజీ కల్పించడంపై దృష్టిసారించామని వెల్లడించారు. విజయవాడలో తొలిసారిగా నేషనల్ సరస్ ఈవెంట్ జరుగుతోందని.. ఈ కార్యక్రమం నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ ఏర్పాట్లను పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈరోజు (శుక్రవారం) పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు.

నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు.. 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం: నాదెండ్ల మనోహర్

విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్
రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల
ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడి



విజయవాడ, (సువార్త ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లుల సామర్థ్యం, చెల్లింపుల ప్రక్రియ వంటి అంశాల్లో పౌరసరఫరాల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు.

అర్హులైన మత్స్యకార కుటుంబాలకు సాయం: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి,(సువార్త ప్రతినిధి): తుఫాను ప్రభావిత ప్రాంతాల మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండ ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల ఉచిత బియ్యం అందజేస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వేట నిలిచిపోవడంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలకు బియ్యాన్ని పంపిణీ చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంత అర్హులైన అన్ని మత్స్యకార కుటుంబాలకు సాయం అందించనున్నట్లు ప్రకటించారు.ఆపద సమయంలో సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వాతావరణం అనుకూలించే వరకు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. అధికారుల హెచ్చరికలను పాటించి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. మత్స్యకారుల ప్రాణ రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కాకినాడ మత్స్యకారుల పడవ ఒడిశాలోని పారాదీప్‌కు సురక్షితంగా చేరిందని... పడవలోని 9 మంది మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

52 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

రూ.29.17 లక్షల విలువైన చెక్కులు అందజేసిన హోంమంత్రి అనిత



పాయకరావుపేట, (సువార్త ప్రతినిధి): పాయకరావుపేట నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు హోంమంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మొత్తం 52 మందికి రూ.29,17,219 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి అనిత అన్నారు.అర్హులైన వారికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.

ఢిల్లీలో 109వ స్కోచ్ అవార్డులు..

ఏపీ, తెలంగాణకు పలు విభాగాల్లో గోల్డ్ అవార్డులు

ఢిల్లీ,(సువార్త ప్రతినిధి):దేశ రాజధాని ఢిల్లీలో 109వ స్కోచ్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలు ప్రభుత్వ విభాగాలు, సంస్థలకు స్కోచ్ గోల్డ్ అవార్డులు లభించాయి. ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్, అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ (ఏపీ ఎస్ఎస్ఏఏటీ)కి గుడ్ గవర్నెన్స్ విభాగంలో స్కోచ్ గోల్డ్ అవార్డు లభించింది. సంస్థ డైరెక్టర్ జి.శ్రీకాంత్ ఈ అవార్డును అందుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఈ మైలురాయిని అందుకున్నామని ఆయన తెలిపారు. గుడ్ గవర్నెన్స్ విభాగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు.ఏపీలోని 13,396 గ్రామ పంచాయతీల్లో విజయవంతంగా గ్రామసభలు నిర్వహించామని.. 100 శాతం మండల పబ్లిక్ హియరింగ్స్ పూర్తి చేసినట్లు శ్రీకాంత్ చెప్పారు. ప్రతి గ్రామసభ, పబ్లిక్ హియరింగ్ లైవ్ స్ట్రీమింగ్ చేశామని తెలిపారు. సోషల్ ఆడిట్ నివేదికలన్నీ డిజిటలైజ్ చేసినట్లు చెప్పారు.

సంపాదకీయం

కొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి?

మానవ నాగరికతల గమనం అనూహ్య వేగంతో, ఆశ్చర్యకరమైన, అదే సమయంలో భయ విహ్వలమైన మార్పులతో సాగుతోంది. ఈ చారిత్రక దశ (21వ శతాబ్ది)లో ప్రజాస్వామ్య వ్యవస్థలకు మార్గదర్శకత్వం వహించే ఒక సరికొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి? ప్రపంచ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశ పౌరులమైన మనకు ఆ ప్రశ్న ఒక విధమైన ఆందోళన, భయాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే, భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉన్నందున. ట్రంప్ అమెరికాలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభం, యూరప్‌లో కరుడుగట్టిన మితవాదశక్తులకు క్రమేణా పెరుగుతున్న రాజకీయ ప్రాబల్యాన్ని గమనిస్తే ప్రజాస్వామ్యానికి దాపురిల్లుతోన్న దయనీయ స్థితి అవగతమవుతుంది. ఈ పరిణామాల దృష్ట్యా '21వ శతాబ్దానికి కొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి? అన్న ప్రశ్న ప్రపంచవ్యాప్తంగా ఎంత అత్యవసరమైనదో మనం అర్థం చేసుకోవచ్చు. రాజ్యాంగాన్ని ఒక నామవాచకంగా మాత్రమే కాకుండా ఒక క్రియగా చూడాలి. ఒక ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపించడం, నిర్మించడం అనే కోణంలో ఆలోచించాల్సిన అవసరమున్నది. అలా ఆలోచిస్తే కొత్త రాజ్యాంగం అనే భావన ప్రజాస్వామ్య భవిష్యత్తును వినూత్నంగా ఊహించేందుకు అవకాశం కల్పిస్తుంది.

సదరు ప్రపంచ ప్రశ్నకు సమాధానమివ్వగల విశిష్టత భారత ప్రజాస్వామ్యానికి ఉందని నిశ్చితంగా చెప్పవచ్చు. నిజమే, మన ప్రజాస్వామ్యం ఇప్పుడు సవ్యంగా లేదు. నిక్కచ్చిగా చెప్పాలంటే ప్రజాస్వామ్య పతనానికి ఒక ఉదాహరణగా ఉంది. అయితే ప్రజాస్వామ్య పునరుజ్జీవానికి, ప్రభావదాయక వికాసానికి దోహదం చేసే కొత్త ఆలోచనలను అది అందించగలదని కూడా మనం నమ్మకంగా చెప్పగలం. పురానవ భారతీయ భావన స్వరాజ్‌నే తీసుకోండి. ప్రజాస్వామ్య ఆదర్శాన్ని సమున్నతపరిచే భావన అది, సందేహం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అన్న ప్రశ్నను సాధారణంగా వివేచించినప్పుడు ప్రజల స్వయం పాలన, పాలకులతో ప్రజలకు ఉండే సంబంధాల తీరుతెన్నులు ప్రధానంగా ఆలోచనకు వస్తాయి. తమ పాలకులను ఎన్నుకునేందుకు, ఎన్నుకున్న తరువాత వారు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా జాగ్రత్త వహించేందుకు పౌరులకు సమాన హక్కు ఉండాలన్నది ప్రజాస్వామ్య భావన. అయితే పౌరుల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనే విషయమై మనం పెద్దగా శ్రద్ధ చూపం. ఇదిగో ఇక్కడే స్వరాజ్ భావనకు గాంధీజీ ఒక భిన్నమైన, మౌలిక అర్థాన్ని సమకూర్చారు. స్వరాజ్ అంటే కేవలం స్వయం పాలన మాత్రమే కాదని, అది మనల్ని మనం నియంత్రించుకోవడమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ తన తోటి పౌరులతో నైతిక విలువల స్ఫూర్తితో సంబంధాలు నెరపడమే స్వరాజ్ అని గాంధీజీ అన్నారు. ఇటువంటి స్వరాజ్యమే ప్రజాస్వామ్య సమస్యలకు పరిష్కారాలను సమకూర్చగలదు. ఈ వినూత్న స్వరాజ్ భావన ప్రకారం ఒక ప్రజాస్వామిక సమాజం ఉమ్మడి ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి. నిష్పాక్షిక చర్చలు, స్వయం నియంత్రణ అనేవి అటువంటి ప్రజాస్వామ్యానికి ప్రాథమిక ప్రాతిపదికలుగా ఉంటాయి. సౌభ్రాతృత్వం అనేది ప్రజాస్వామ్య పరిపుష్టికి ఒక ప్రాథమిక నిబంధన అని డాక్టర్ అంబేడ్కర్ సైతం నొక్కి చెప్పడం గమనార్హం. సమాజంలో సహోదరభావం లేనప్పుడు ప్రజాస్వామ్యం ఆచరణలో విజయవంతమవదని ఆయన స్పష్టం చేశార్ు

ప్రజాస్వామ్యం అంటే కేవలం మంచి వ్యవస్థలు ఉండడం మాత్రమే కాదు, ప్రజాస్వామిక పద్ధతుల బలమైన ఆచరణ కూడా. ప్రజలలో ప్రజాస్వామిక ఆకాంక్షలు సహజంగా ఉంటాయి. అయితే సమాజ సమష్టి జీవనంలో ప్రజాస్వామిక పద్ధతులను నియమబద్ధంగా పెంపొందించాల్సి ఉంటుంది. ఒక ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించడమంటే ప్రజాస్వామిక పద్ధతులను పరిపుష్టం చేయడమే. పంటల సాగు కార్యకలాపాలు ప్రజాస్వామిక పద్ధతులు, సుగుణాలను ఎలా పెంపొందిస్తాయో మానవ శాస్త్రవేత్త ముకూలికా బెనర్జీ తన పరిశోధనా గ్రంథం 'కల్టివేటింగ్ డెమొక్రసీ'లో వివరించారు. ప్రజాస్వామ్య సంస్కృతిని నిర్మించేందుకు, సుస్థిరం చేసేందుకు సమాజంలో పరస్పర సంబంధాలు సోదరభావంతో ఉండాలి. సమాజ సభ్యులందరికీ ఒక ఉమ్మడి లక్ష్యం ఉండాలి. నిత్య పరిణామశీల కాలంలో ప్రభవించే ప్రతి కొత్త తరానికీ ఆ ఉమ్మడి లక్ష్యాన్ని మళ్లీ మళ్లీ వివరించాలి. సద్వర్తనులు అయిన రాజకీయ నాయకులను రూపొందించుకోవాలి. ప్రజాస్వామ్య ప్రక్రియలలో స్వార్థ ప్రయోజనాలకు యథాలాపంగా పాల్గొనే వారికి కాకుండా ఒక సమున్నత ఆశయానికి నిబద్ధమై, దాన్ని సాధించేందుకు అంకితమయ్యే ఆదర్శవాదులకు అధిక ప్రాధాన్యమివ్వాలి.

21వ శతాబ్దిలో ప్రజాస్వామిక వ్యవస్థల రూపకల్పన విషయమై పునరాలోచనకు 20వ శతాబ్ది భారతీయ రాజకీయ ఆలోచనాపరుల భావ స్రవంతి విశేషంగా దోహదం చేయగలదు. వారందరూ పరిపూర్ణ ప్రగతిశీలురు, స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థల తీరుతెన్నుల సార్థకతను సంశయించినవారే. 'ప్రజా స్వామ్య సాఫల్యతకు అంబేడ్కర్ నొక్కి చెప్పిన ప్రాథమిక నిబంధనలు, మానవేంద్రనాథ్ రాయ్ ప్రతిపాదించిన పార్టీ రహిత ప్రజాస్వామ్యం, భారతదేశ రాజ్య పాలనా పద్ధతుల పునర్నిర్మాణం విషయమై జయప్రకాశ్ నారాయణ్ వాదనలు, అధికార వికేంద్రీకరణకు రామ్‌మనోహర్ లోహియా సూచించిన చౌకంభా రాజ్ (గ్రామం, జిల్లా, రాష్ట్రం, కేంద్రం అనే నాలుగు స్తంభాల రాజ్యం) మొదలైన విశిష్ట ఆలోచనలు ఏవీ వారి వారి జీవిత కాలంలో విస్తృత స్థాయిలో ఆమోదం పొందలేదు. ప్రస్తుత కాలంలోనూ ఆ భావాలను వాటి మౌలిక రూపంలో అనుసరించలేము. అయితే ఆధునిక ప్రజాస్వామ్యాలలో మనం ప్రశ్నించకుండా, సహజమైనవిగా భావించే కొన్ని ప్రాథమిక వ్యవస్థలను, విశ్వాసాలను సరికొత్తగా పునర్నిర్మించుకునేందుకు అవి తప్పక దోహదం చేస్తాయి.ఆధునిక ప్రజాస్వామ్యాలలోని లోపాలు, లొసుగులు కొన్నిటిని నిశితంగా చూద్దాం. ఈ ప్రజాస్వామ్యాలు చాలా విస్తృతస్థాయిలో పనిచేస్తుండడంతో స్వయం పాలన అనేది అర్థవంతంగా అమలవడం అసాధ్యమవుతోంది. జాతి రాజ్యాలు, వాటిలోని పాలనా విభాగాలు సైతం అదుపు చేయలేనివిగా ఉంటున్నాయి. ప్రయోజనకరమైన స్వయం పాలనను అవి అనుమతించడం లేదు. ఒక సమస్య ఏ స్థాయిలో కనిపిస్తుందో, దానిని పరిష్కరించే శక్తి లేదా అధికారం అంతకంటే భిన్నమైన, సాధారణంగా చాలా పై స్థాయిలో ఉంటుంది. ఈ రెండిటి మధ్య పొంతన ఉండడం లేదు. ఫలితంగా ప్రజల సమస్యలు తీరకపోగా అవి మరింత సంక్లిష్టమవుతున్నాయి. ప్రజాస్వామిక పాలనా వ్యవస్థను క్రింది స్థాయి నుంచి వికేంద్రీకరించాలనే వాదన ఒకటి ఉన్నది. ఈ వికేంద్రీకరణ అనేది 'సబ్సిడియారిటీ సూత్రం' (ఒక సమస్యను పరిష్కరించడం లేదా ఒక నిర్ణయాన్ని తీసుకోవడం అనేది దానికి అత్యంత సమీపంలో ఉన్న, సమర్థంగా పరిష్కరించగల లేదా మెరుగ్గా తీసుకోగల కింది స్థాయి అంటే స్థానిక పాలనా వ్యవస్థలే పరిష్కరించడం లేదా తీసుకోవడం) ప్రకారం జరిగి తీరాలి. ప్రతి 5 లేదా 4, లేదా 2 ఏళ్లకు జరిగే ఎన్నికల కాల పరిమితి ఒకే సమయంలో ఇది చాలా తక్కువగానూ, చాలా ఎక్కువగానూ ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రజాహిత పాలన చేస్తున్న ప్రభుత్వాలకు ఐదేళ్ల కాలం సరిపోదు.

మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి.. విశాఖలో వర్షాలపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్



విశాఖపట్నం, (సువార్త ప్రతినిధి): జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా అధికారులతో కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. విద్యుత్, తాగునీరు, రహదారులను వెంటనే పునరుద్ధరించాలని తెలిపారు. పునరావాసం కల్పించిన చోట అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. అలాగే, తాగునీటికాలుష్యం జరగకుండా చూడాలని చెప్పారు. భారీ వర్షం కారణంగా జరిగిన నష్టాల అంచనాలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో గత మూడు రోజుల్లో 30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని కలెక్టర్ తెలిపారు. 14 చోట్ల నీరు నిలిచిపోగా 10 చోట్ల క్లియర్ చేయడం జరిగిందన్నారు. వేర్వేరు చోట్ల 71 చెట్లు కూలిపోగా 61 చెట్లను తొలగించినట్లు వెల్లడించారు. ప్రతిచోట క్లోరినేషన్, శానిటేషన్ జరగాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వేర్వేరు అంశాలపై 116 ఫిర్యాదులు అందగా 97 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించినట్లు కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.

గోదావరికి వరద ముప్పు.. ఈనెల 26 నాటికి 10 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశం



కోనసీమ, (సువార్త ప్రతినిధి):భారీ వర్షాల నేపథ్యంలో గోదావరికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈనెల 26 నాటికి 10లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సెప్టెంబర్ 27 నాటికి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో భారీ వర్షాలు, గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది.ప్రజల భద్రతకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. గత 24 గంటల్లో జిల్లాలో 114 మి.మీ. సగటు వర్షపాతం నమోదు అయినట్లు కలెక్టర్ చెప్పారు. రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు. వినాయక నిమజ్జనాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జన ఘాట్ల వద్ద నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు. వినాయక నిమజ్జనాలకు క్రేన్లు, భద్రతా ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. వర్షాల కారణంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వ్రస్తుతానికి సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. 'అవేర్' యాప్ ద్వారా వాతావరణ హెచ్చరికలు తెలుసుకోవాలని.. అత్యవసర సమస్యల పరిష్కారానికి జిల్లా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని చెప్పారు. కంట్రోల్ రూం నంబర్: 08856-293104కు ఫిర్యాదు అందిన రెండు గంటల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్, అధికార యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని ఎస్పీ రాహుల్ మీనా పేర్కొన్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో భారీ వర్షాలు.. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో విమానాల ఆలస్యం..



(సువార్త ప్రతినిధి): తూ.గో. జిల్లా: ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, పోలవరం నవో వలు జిల్లాల్లో విపరీతంగా వానలు పడుతున్నాయి. చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. నదులకు పెద్ద ఎత్తున వరదనీరు పోటెత్తుతోంది. ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్సులు, రైళ్లు, విమాన సర్వీసులు ఆలస్యమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

భారీ వర్షాల కారణంగా రాజమహేంద్రవరం విమానాశ్రయంలో పలు సర్వీసుల రాకపోకలు ఆలస్యమయ్యాయి. ఈరోజు హైదరాబాద్ నుంచి స్థానిక ఎయిర్‌పోర్టుకు రావాల్సిన విమానం ఆలస్యమైంది. మధ్యాహ్నం ఒంటి గంటకు రావాల్సిన ఖీ-91 విమాన సర్వీసు గంట ఆలస్యమైంది. అదే సంస్థకు చెందిన మరో విమానం నిన్న రాత్రి రాజమహేంద్రవరానికి చేరుకున్నా వాతావరణం అనుకూలించకపోవడంతో 3 గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఎంతసేపు ఎదురు చూసినా పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో చివరికి పైలట్ విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. దీంతో ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

మరోవైపు, వాయుగుండం ప్రభావంతో జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, రోడ్లపై చెట్లు విరిగిపడటం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అనపర్తి-పొలమూరు రోడ్డులో ఎర్రకాలువ వంతెనపై పెద్ద చెట్టు కూలిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో నిడదవోలు పరిసర ప్రాంతాల్లో పలు రహదారులపైకి వరదనీరు చేరింది. సింగవరం-తాళ్లపాలెం రోడ్డుపైకి నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్ రహదారులు కూడా నీట మునిగాయి.

ఏపీలో మద్యం దుకాణాల లాటరీ వాయిదా..

ఏపీలో మద్యం దుకాణాల లాటరీ షెడ్యూల్‌లో మార్పు

అక్టోబర్ 5వ తేదీన కొత్త లైసెన్సుల ఎంపిక

మిగిలిన 400 షాపులకు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఒక దుకాణానికి కనీసం 10 దరఖాస్తులు వస్తేనే లాటరీ

రెన్యువల్ ఫీజుల ద్వారా ప్రభుత్వానికి రూ.1,268 కోట్ల ఆదాయం



(సువార్త ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో మద్యం దుకాణాల లాటరీ నిర్వహణ షెడ్యూల్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత సెప్టెంబర్ 30న లాటరీ నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ, తాజాగా దానిని అక్టోబర్ 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.నవీకరణ (రెన్యువల్) కాని సుమారు 400 మద్యం దుకాణాలకు కొత్తగా దరఖాస్తులను ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఆసక్తి గల వ్యాపారులు గురువారం నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అందిన దరఖాస్తుల ఆధారంగా అక్టోబర్ 5న లాటరీ నిర్వహించి, కొత్త లైసెన్సుదారులను ఎంపిక చేస్తారు.అయితే, ఒక దుకాణానికి కనీసం 10 దరఖాస్తులు వస్తేనే అక్కడ లాటరీ పద్ధతిని చేపట్టనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, సాయంత్రం నాటికి రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఆర్ఈటీ) రెన్యువల్, లైసెన్స్ ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రూ. 1,268 కోట్ల ఆదాయం సమకూరినట్లు సమాచారం.

చలో విజయవాడకు SGSW ఉద్యోగుల సన్నాహాలు

27న భారీ నిరసనకు తరలిరానున్న ఉద్యోగులు..

డిమాండ్ల సాధనకు ఐక్య కార్యాచరణ



గోపాలపురం (సువార్త ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న విజయవాడలో నిర్వహించనున్న "చలో విజయవాడ" కార్యక్రమానికి గోపాలపురం మండల ఉద్యోగులు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన వినతి పత్రాన్ని మండల ఉద్యోగులు ఎంపీడీవో మంగా యమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టనున్న కార్యాచరణను వివరించారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో రెండు సంవత్సరాల ఇంక్రిమెంట్ మంజూరు, ూూూ అమలు, తొమ్మిది నెలలుగా ఆలస్యమైన జీతాలకు సంబంధించిన ఎరియర్స్ చెల్లింపు, ఆలస్యమైన కాలానికి ప్రత్యేక ఇంక్రిమెంట్, కనీస మూల వేతనం రూ.30,000గా నిర్ణయించడం, 11ను రద్దు చేయడం తదితర అంశాలు ఉన్నాయి. అలాగే విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు మూడు నెలల్లోగా ఆర్థిక ప్రయోజనాలు అందించాలని, అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు. సంబంధిత ఉద్యోగ సంఘాలకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న విజయవాడలో నిరవధిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉద్యోగులు తెలిపారు. అనంతరం 28వ తేదీ నుంచి ప్రభుత్వానూ+ూపై ఉద్యోగుల ఐక్య కార్యాచరణలో భాగంగా తదుపరి ప్రత్యక్ష కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో గోపాలపురం మండలానికి చెందిన వలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్



విశాఖపట్నం, (సువార్త ప్రతినిధి): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో నకిలీ ఐడీ కార్డులతో దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల్లో పైడిపాటి వెంకట భార్గవ్, పొతిన్ శ్రీకాంత్, ఇసుకపల్లి నాగేంద్ర వర్మ, గర్తియ రవిశంకర్, బంగారు సతీశ్ కుమార్, ఇసుకపల్లి వంశీ, నవాబు, యువరాజులుగా పోలీసులు గుర్తించారు. వీరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు స్వాధీనం చేసుకున్నారు. చేపట్టారు.

స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల ఒరిజినల్ ఐడీ కార్డులను మార్ఫింగ్ చేసి ప్లాంట్‌లోకి దొంగలు ప్రవేశించారు. నకిలీ సీఐఎస్ఎఫ్ స్టాంపులతో నకిలీ ఐడీ కార్డులను తయారు చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. నకిలీ కార్డుల సహాయంతోనే వారు ప్లాంట్‌లోకి ప్రవేశించి రాగి, ఉక్కును దొంగిలించినట్లుగా పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి సుమారు 300 కేజీల రాగి, ఐదు నకిలీ ఐడీ కార్డులు, రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తీరం దాటింది.. వేదన మిగిలింది

శ్రీకాకుళం/ టెక్కలి/ నందిగాం, (సువార్త ప్రతినిధి):జిల్లాను వణికించిన తుఫాన్ గండం గట్టెక్కింది. కళింగపట్నం వద్ద అర్ధరాత్రి తుఫాన్ తీరం దాటింది. గత మూడురోజులుగా జిల్లాను అతలాకుతలం చేసిన వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. జిల్లాలో ఈనెల 22న 42 మి.మీ, 23న 87.3 మి.మీ, 24న అత్యధికంగా 98.99 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. తుఫాన్ బీభత్సం వల్ల.. పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రహదారులపై వరదనీరు పారుతోంది. జిల్లాలో 7,259 హెక్టార్లలో వరి పంట, 630 హెక్టార్లలో ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి. అత్యధికంగా సంతబొమ్మాళి మండలంలో 2,904 హెక్టార్లలో వరిపంటకు నష్టం వాటిల్లింది. అలాగే మొక్కజొన్న పంట 459.5 హెక్టార్లలో... పత్తి 94హెక్టార్లలో ముంపునకు గురైనట్టు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా గుర్తించి కలెక్టర్‌కు నివేదిక అందజేశారు.

ముంచుకొస్తున్న వరద..

జిల్లాలో వర్షాలు తగ్గినప్పటికీ.. ఒడిశా రాష్ట్రంతోపాటు పార్వతీపురం మన్యం జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాలతో వరద ముప్పు పొంచి ఉంది. నాగావళి, వంశధార నదులకు భారీగా వరదనీరు పోటెత్తే ప్రమాదం ఉంది. ప్రస్తుతం బహుదా నదికి 23 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా... నాగావళికి 25 వేల క్యూసెక్కుల నీరు చేరుతోంది. నాగావళి ప్రమాద హెచ్చరిక స్థాయి 45వేల క్యూసెక్కులు అయినప్పటికీ, అకస్మాత్తుగా వచ్చే వరదలను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా 86 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 221 మందికి అక్కడ ఆశ్రయం కల్పించారు. సహాయక చర్యల కోసం రెండు ఎస్‌డీఆర్ఎఫ్, ఒక ఎన్డీఆర్ఎఫ్ బృందాలు క్షేత్రస్థాయిలో మోహరించాయి. అలాగే కేంద్ర, రాష్ట్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

విద్యుత్ శాఖకు భారీ నష్టం..

తుఫాన్, ఈదురుగాలుల ధాటికి జిల్లావ్యాప్తంగా 83 ఇళ్లు దెబ్బతిన్నాయి. విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లింది. 152 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్, విపత్తు నిర్వహణ బృందాలు స్పందించి పునరుద్ధరణ పనులు చేపట్టాయి. దెబ్బతిన్న అంపోలు 33 కేవీ సబ్‌స్టేషన్‌ను కేవలం 8 గంటల్లోనే పునరుద్ధరించి విద్యుత్ సరఫరా ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో 11కేవీ లైన్లన్నీ పనిచేస్తున్నాయని, తాగునీటి సరఫరాకు కూడా ఎలాంటి అంతరాయం లేదని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు పలుచోట్ల కూలిన చెట్లను తొలగించి.. రహదారుల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ నెలలో ప్రసవతేదీలు ఉన్న 42 మంది గర్భిణులను గుర్తించి, వారిని ముందుగానే సురక్షితంగా ఆస్పత్రులకు తరలించడం గమనార్హం. మరోవైపు వంశధార ఇంజనీరింగ్ అధికారుల వ్యూహాత్మక చర్యలతో ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హిరమండలం రిజర్వాయర్‌లో ఏకంగా 1 టీఎంసీ నీటిని నిల్వ చేశారు.తుఫాన్ తీరం దాటినప్పటికీ.. అక్కక్కడా ఈదురుగాలులు, వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం



వరకూ అందరూ అప్రమత్తంగా ఉండాల'ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాత్రి మీడియాతో సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ 'శ్రీకాకుళం, పోలాకి, గార, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతాయి. ప్రభుత్వ విభాగాలు, క్షేత్రస్థాయి అధికారులు, అత్యవసర సహాయక బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, నీరు నిలిచిన ప్రాంతాలు, ఇతర నష్టాలను గుర్తించి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి. తాగునీటి సరఫరా, వీధుల పారిశుద్ధ్య పనులను తక్షణమే చేపట్టి సాధారణ స్థితికి తీసుకురావాలి. దెబ్బతిన్న తీరప్రాంత, అంతర్గత రహదారులను.. వాహనాల రాకపోకలకు అనువుగా తక్షణమే మార్చాలన్నారు. నాగావళి, బాహుదా నదుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాల'ని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం వరకు ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. హాస్టళ్ల నుంచి విద్యార్థులు బయటకు వెళ్లకుండా చూసే బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. పాఠశాలల పరిసరాలు, అక్కడికి వెళ్లే రహదారులు సురక్షితంగా ఉంటేనే శుక్రవారం పాఠశాలలు తెరవాలని విద్యాశాఖకు స్పష్టం చేశారు. విపత్తు సాయం కోసం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

విశాఖలో భారీ వర్షం.. అప్రమత్తమైన యంత్రాంగం



విశాఖపట్నం, (సువార్త ప్రతినిధి): నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులతోపాటు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) యంత్రాంగం అప్రమత్తమైంది. నగరంలో కొండవాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వారంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. బుధవారం కైలాస పురం కస్తూరి నగర్‌లో కొండ చరియలు జారి పడిన ప్రాంతాన్ని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్‌తో కలిసి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. అనంతరం కస్తూరి నగర్‌లోని 8 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు వారు ఆదేశించారు. అలాగే సాయి నగర్, వాంబే కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ముందస్తు భద్రతా చర్యలపై వారు సమీక్షించారు. అలాగే జీవీఎంసీ సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆ క్రమంలో 56 ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. అత్యవసర సహాయక చర్యలకు 22 జేసీబీలు, 149 టిప్పర్లు/టాటా ఏస్‌లు, 30 మినీ ఎక్స్‌కవేటర్లను అధికారులు సిద్ధం చేశారు.

86 పట్టణ స్థానిక సంస్థల్లో ప్రత్యేకాధికారుల పదవీకాలం పొడిగింపు



అమరావతి,(సువార్త ప్రతినిధి): రాష్ట్రంలోని 86 పట్టణ స్థానిక సంస్థల్లో ప్రత్యేకాధికారుల పదవీకాలాన్ని ప్రభుత్వం మరో ఆర్నెల్లు పొడిగించింది. ఇందులో 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు/ నగర పంచాయతీలున్నాయి. ఈ పొడిగింపు సెప్టెంబరు 18 నుంచి ఆర్నెల్ల పాటు లేదా ఎన్నికైన పాలకవర్గం బాధ్యతలు చేపట్టే వరకు ఏది ముందైతే అప్పటి వరకూ కొనసాగనుంది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ప్రత్యేకాధికారుల పదవీకాలం పొడిగించిన 11 కార్పొరేషన్లలో విశాఖపట్నం, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు, విజయనగరం ఉన్నాయి. ఆయా కార్పొరేషన్లకు సంబంధిత జిల్లా కలెక్టర్లు ప్రత్యేకాధికారులుగా కొనసాగనున్నారు. నరసాపురం మున్సిపాలిటీకి ఇప్పటివరకు ప్రత్యేకాధికారిగా ఉన్న భీమవరం జాయింట్ కలెక్టర్ స్థానంలో నరసాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిని నియమించారు.

ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ చేపట్టండి



టెక్కలి, (సువార్త ప్రతినిధి):: గిరిజన పోస్టుమెట్రిక్ విద్యార్థులు నలుగురు రైలు ప్రమాదంలో మృతిచెందడం పట్ల దళిత, ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్, పీవోల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత వార్డెన్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు చొప్పున పరిహారం అందించాలని కోరారు. దెబ్బలు తగిలి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న సాల్మన్‌రాజుకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. డీడీ అన్నందొర వార్డెన్‌పై తూతూమంత్రంగా విచారణ చేసి వెళ్లిపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ డి.గణేష్, కేఎన్‌పీఎస్ అధ్యక్షులు బెలమర ప్రభాకరరావు, కోత ధర్మారావు, చల్లా రామారావు, దినేష్, గేదెల రమణమూర్తి, జన్ని సింహాచలం, టి.సూర్యం, గోవిందరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలను ఆదుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. రూ.25లక్షల వంతున ఎక్స్‌గ్రేషియా, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన యువకుల కుటుంబాలకు రూ.కోటి వంతున పరిహారం చెల్లించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి డిమాండ్ చేశారు.

9 వరకు 'సర్' కీలక అధికారుల బదిలీలకు బ్రేక్



అమరావతి, (సువార్త ప్రతినిధి): రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ విధులు నిర్వహిస్తున్న కీలక ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగులపై నిషేధాన్ని అక్టోబరు 9 వరకు పొడిగించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సర్ కొత్త షెడ్యూల్ ప్రకారం సీఈవో వివేక్‌యాదవ్ ఈ చర్యలు తీసుకున్నారు.

ఉపాధ్యాయుల పనితీరుపై సమీక్ష

అమరావతి,(సువార్త ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనితీరుపై సమీక్షకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. విద్యాహక్కు చట్టంలో భాగంగా ఎన్‌సీఈఆర్‌టీ సూచికల అమలులో భాగంగా చర్యలు చేపట్టింది. అభ్యసన ఫలితాల ఆధారంగా బోధించడం, మొదటి జనరేషన్ విద్యార్థులను వివిధ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడాన్ని ఒకటో సూచికగా పేర్కొన్నారు. రెండో సూచికలో సబ్జెక్టును స్పష్టంగా, తగిన ఉదాహరణలతో బోధించడం, విద్యార్థుల్లో తప్పులు, సందేహాలు, అపోహలను గుర్తించి పరిష్కరించడం వంటి అంశాలున్నాయి. ఇక మూడో సూచికలో తరగతి గదిని వివిధ కార్యకలాపాలకు వినియోగించడం, పాఠశాల పరిశుభ్రతను పరిరక్షించడం, విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, స్వీయ క్రమశిక్షణను పెంపొందించడం, విద్యార్థుల హాజరు



విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులతో పంచుకోవడం ఉన్నాయి. నాలుగో సూచికలో విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కొనసాగించడం, ఐదో సూచికలో స్వీయ అభ్యాసం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడం, ఇన్ సర్వీస్ విద్యా కార్యక్రమాల్లో పాల్గొనడం ఉండగా, ఆరో సూచికలో ఉదయం అసెంబ్లీ నిర్వహణ, టైమ్ టేబుల్, పరీక్షలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల బాధ్యతల నిర్వహణ పొందుపరిచారు.

మెరుగుపరచడం, విద్యార్థి కేంద్రంగా బోధనా విధానాలు అనుసరించడం, విద్యార్థులు చెప్పేది ఓపికగా వినడం,

ఆక్వారంగంలో సందిగ్ధతకు తెర

కాకినాడ, (సువార్త ప్రతినిధి): ఆక్వారంగంలో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా ఫార్మర్స్ అసోసియేషన్.. స్రీంప్ హేచరీస్ అసోసియేషన్ మధ్య కాకినాడలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు చేశారు. సీడ్ క్వాలిటీ శాస్త్రీయ పద్ధతిలో నాణ్యత పెంచి సరఫరా చేయాలని నిర్ణయించారు. 'లక్ష సీడ్‌కి ఇరవై వేల సీడ్ బోనస్(శాతం), వచ్చిన ప్రతి ప్యాకెట్‌లో ఉన్న కౌంట్‌లో నుంచి పది శాతం డిస్కౌంట్



లార్వా స్టేజ్ 10పైన అమ్మకం జరపాలి. ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా హేచరీకి వచ్చి స్వయంగా సీడ్ నాణ్యతను పరీక్షించి సీడ్ పట్టుకుని వెళ్లాలి. హేచరీ అసోసియేషన్, ఫార్మర్ అసోసియేషన్ ప్రతి నాలుగు నెలలకోసారి కచ్చితంగా సమావేశం కావాలి. ప్రస్తుత రొయ్యల వ్యాధుల తీవ్రత దృష్ట్యా ఏరియాలు ఎంపిక చేసుకుని క్రాప్ గ్యాప్ కోసం ఏప్రిల్ 15 నుంచి మే 30 వరకు అంటే 45 రోజులు ఆరుదల చేసుకోవాలి' అని సమావేశంలో తీర్మానించారు.సీడ్ కొనుగోలులో మధ్యవర్తుల ప్రమేయం ఏ విధంగా ఉండాలి? ఏ విధంగా దిశానిర్దేశం చేసుకోవాలి? అనే అంశాలపై

సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్రీంప్ హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఉపాధ్యక్షుడు, బావట్ల ఎమ్మెల్యే వి.నరేంద్రవర్మ, వైఎన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, సెక్రటరీ ఎస్.సూర్యనారాయణరెడ్డి, ఏపీ స్టేట్ ఆక్వా ఫార్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కనుమూరి భాస్కరరాజు, అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు, ఉపాధ్యక్షుడు ఈదర యశ్వంత్‌కుమార్ తదితరులు

ఇవ్వాలి. తప్పనిసరిగా పోస్టు వచ్చే సమావేశంలో చర్చిద్దామని నిర్ణయించారు. ఈ పాల్గొన్నారు.

బజార్‌లో పోస్టుల అమ్మకం

విశాఖపట్నం(సువార్త ప్రతినిధి): జిల్లాలోని రైతుబజార్లలో ఎస్టేట్ అధికారులు, సూపర్‌వైజర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వకుండా రహస్యంగా ఇంటర్వ్యూలు నిర్వహించడంపై అనుమానాలు అధికమవుతున్నాయి. మూడు ఎస్టేట్ అధికారుల పోస్టులు, పది సూపర్‌వైజర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు చిన్న ఉద్యోగానికి కూడా బీటెక్ చదివిన యువత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేస్తున్న సంగతి తెలిసిందే. అలాంటప్పుడు ఈ పోస్టులను నోటిఫికేషన్ ఇస్తే వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చేవి. కానీ 13 పోస్టుల ఇంటర్వ్యూలకు కనీసం 1ఃగ నిష్పత్తిలో 26 మందిని కూడా పిలవలేదు. కేవలం 19 మందిని పిలిచి మమ అనిపించారు. ఇందులో బీసీలు, ఎస్‌సీలు, ఎస్‌టీలు, మహిళలు ఎంతమంది అనేది తెలియదు. ఏ విధంగా ఆయా వర్గాలకు ఈ ఉద్యోగాల సంఖ్యను కేటాయించారో కూడా తెలియదు. అంతా చాలా రహస్యంగా చేశారు. ఇవన్నీ రాజకీయ సిఫారసుల మేరకు జరిగాయని ఆరోపణలు



అధికార యంత్రాంగం స్పందించలేదు. నోటిఫికేషన్ ఇచ్చామని గాని, రిజర్వేషన్ల ప్రక్రియ పాటించామని గానీ వెల్లడించలేదు. ఇవన్నీ జాయింట్ కలెక్టర్ ఆమోదంతో జరగాలి. అక్కడి నుంచే విజయవాడకు వెళ్లాలి. కానీ ఇక్కడ జేసీ పాత్రను నామమాత్రం చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి, వారి జాబితాను విజయవాడకు పంపినట్టు తెలుస్తోంది. ఎవరికి ఉద్యోగాలు ఇవ్వాలో ముందు నిర్ణయించేశారని, ప్రక్రియ అంతా నామమాత్రమేనని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత నిర్భయంగా ఈ పోస్టులను భర్తీచేయడం వెనుక వ్యవసాయ శాఖ పెద్దలు ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీవ్రమైన ఆరోపణలు వస్తున్న దృష్ట్యా ఈ ఇంటర్వ్యూలను రద్దు చేసి, కొత్తగా నోటిఫికేషన్ జారీ చేసి ప్రక్రియ మొత్తం పారదర్శకంగా నిర్వహించాలని నిరుద్యోగ యువత డిమాండ్ చేస్తున్నారు.

వినిపిస్తున్నాయి. ఒక్కో పోస్టు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రేటు పలికిందని అంటున్నారు. ఈ లెక్కన ఈ 13 పోస్టుల ద్వారా కోటి రూపాయలకు పైగానే చేతులు మారాయని చెబుతున్నారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారని ప్రచురించిన కథనంపై

48 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

తిరుపతి(నేరవిభాగం)(సువార్త ప్రతినిధి): 48 మద్యం దుకాణాలకు లైసెన్సుల కేటాయింపునిమిత్తం ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాలో మొత్తం 248 ఎ-4 మద్యం దుకాణాలుండగా.. 202 దుకాణాల లైసెన్సులు పునరుద్ధరించబడ్డాయి.మిగిలిన 46 దుకాణాలతో పాటు గతంలో పనిచేయని మరో రెండు దుకాణాలను కలిపి నూతన లైసెన్సింగ్ విధానంలో లాటరీ ద్వారా కేటాయింపులు చేపట్టనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎక్సైజ్ డీసీ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లీశ్వరరెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. అక్టోబరు 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబరు 3న దరఖాస్తుల పరిశీలన నిర్వహించి.. 5న ఉదయం 8 గంటలకు కలెక్టర్ సమక్షంలో లాటరీ నిర్వహిస్తారు.ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా, ఒకే దుకాణానికి ఎన్నిసార్లయినా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రతి దుకాణానికి కనీసం నాలుగు దరఖాస్తులు రావాల్సి ఉంటుంది. నాలుగు దరఖాస్తులు రాని దుకాణాలకు నిబంధనల మేరకు గడువు పొడిగించే అవకాశం ఉంది. స్టేషన్ల వారీగా దుకాణాలు.....శ్రీకాళహస్తి10, నాగలాపురం 10, గూడూరు 9, చంద్రగిరి 6, వెంకటగిరి 5, పుత్తూరు 2, సూళ్లూరుపేట 4, తిరుపతి రూరల్ 1, వాకాడు 1 చొప్పున మొత్తం 48 దుకాణాలకు లైసెన్సులు కేటాయించనున్నారు.

పట్టణ స్థానిక సంస్థలకు గ్రేడ్-2 కమిషనర్లు

అమరావతి,(సువార్త ప్రతినిధి): రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 అధికారుల తుది కేటాయింపును ప్రభుత్వం ఖరారు చేసింది. మల్టీజోన్-1 పరిధిలో 14 మందిని, మల్టీజోన్-2కు 23 మందిని కేటాయిస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ గురువారం వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2025, స్థానిక కేడర్లకు ఉద్యోగుల కేటాయింపునకు సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 అధికారుల నుంచి ఆప్షన్లు స్వీకరించారు. అనంతరం రాష్ట్రస్థాయి అమలు కమిటీ సమర్పించిన తుది జాబితాను ప్రభుత్వం ఆమోదించింది. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ కేటాయింపు ఉత్తర్వులు ఎన్నికలు పూర్తయిన తర్వాత అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.



ఎన్నికల ముందస్తు సన్నాహకాల్లో అధికారులు నిమగ్నమై ఉండటంతో తదుపరి చర్యలను ఎన్నికల అనంతరం చేపట్టనున్నారు. కేటాయింపుల ఉత్తర్వులను అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

ఎక్కడ ఎంత వర్షం..?



(సువార్త ప్రతినిధి): తీవ్ర వాయుగుండం తీరం దాటిన తర్వాత ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉత్తరకోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. మన్యం, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిశాయి. దక్షిణకోస్తాలో

మోస్తరు నుంచి భారీగా, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి. కోస్తాంధ్రలో ముసురుపట్టినట్లు చాలా ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వాన జల్లులు పడుతున్నాయి. మన్యం జిల్లా చిలకలపల్లెలో అత్యధికంగా 10.82, రాజమండ్రిలో 10.6, గాడాలలో 10.25, మన్యం జిల్లా మక్కువలో 10.1, తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడిలో 9.27, అల్లూరి జిల్లా చింతపల్లిలో 8.84, మన్యం జిల్లా పార్వతీపురంలో 8.72, తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో 8.07, కాకినాడ అర్బన్‌లో 7.85, రూరల్‌లో 7.6, తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో 7.57, కాకినాడ జిల్లా జగ్గంపేటలో 7.15, పెద్దాపురంలో 7.1, విజయనగరం జిల్లా బొబ్బిలిలో 7 సెంటీమీటర్ల వాన పడింది. కోస్తా జిల్లాల్లోని 270 ప్రాంతాల్లో 2 సెంటీమీటర్లకుపైగా వాన కురిసింది.

1,468 గ్రామాలకు నిలిచిన విద్యుత్ సరఫరా

విశాఖపట్నం(సువార్త ప్రతినిధి): తీవ్ర వాయుగుండంతో కురిసిన వర్షాలు, గాలులుకు ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వివిధ జిల్లాల్లో 1,468 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 33/11 కేవీ సబ్‌స్టేషన్లు 127 ప్రభావితం కాగా, 111 వరకూ 33 కేవీ ఫీడర్లకు నష్టం వాటిల్లింది. 195 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు



పాడైపోయాయి. మొత్తం 8,87,757 సర్వీసులకు సరఫరా నిలిచిపోయింది. ఈపీడీసీఎల్ అధికారులు రెండు రోజులు ముందుగానే సహాయక, పునరుద్ధరణ చర్యలకు ఏర్పాట్లు చేసుకోవడంతో సాయంత్రం 5గంటలకు 8,30,679 సర్వీసులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సుమారు 745 మంది సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో పాల్గొన్నారు. ప్రాథమిక అంచనాల మేరకు రూ.2.51కోట్ల నష్టంవాటిల్లింది. సీఎండీ పృథ్వీతేజ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ సూర్యప్రకాశ్, సీజీఎంలు సాల్మన్‌రాజు, మహేంద్రనాథ్, రాజబాబు, శ్యాంబాబు ప్రభావిత జిల్లాలకు వెళ్లి పనులు పర్యవేక్షిస్తున్నారు.

గ్లోబల్ ఫ్రూట్ బౌల్‌గా హార్టికల్చర్ హబ్!

అమరావతి(సువార్త ప్రతినిధి): రాయలసీమలోని ఉద్యాన పంటల హబ్‌ను గ్లోబల్ ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేసి, హార్టీకల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో కలిపి రాయలసీమలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లతో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో ఉద్యాన పంటలు, రైతు ఉత్పత్తిదారు సంఘాలు, ఆహారశుద్ధి పరిశ్రమలు, మార్కెటింగ్ వ్యవస్థలను అనుసంధానం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. క్లస్టర్, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రైతు ఉ



త్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల తరహాలో రైతులు పరస్పరం సహకరించుకుంటూ ఎఫ్‌పీవోలుగా ఏర్పడి, తమ ఉత్పత్తులను సమష్టిగా మార్కెట్ చేసుకునే విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన పంటల సాగులో కొత్త రకాల పంటల ఎంపిక, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అంతర్జాతీయ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించి ఫలితాలు సాధించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. హార్టీకల్చర్ హబ్ ద్వారా వచ్చే ఐదారేళ్లలో సీమను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రతి క్లస్టర్‌లో రైతులను ఛాంపియన్ ఫార్మర్లుగా తీర్చిదిద్దేలా కార్యాచరణ ఉండాలన్నారు.

నీట్ పీజీ ఫలితాలు విడుదల



హైదరాబాద్,(సువార్త ప్రతినిధి): దేశవ్యాప్తంగా ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ, డీఆర్ఎన్‌బీ, పీజీ డిప్లొమా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన 'నీట్-పీజీ' ప్రవేశ పరీక్ష ఫలితాలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైనట్సస(ఎన్‌బీఈఎంఎస్) విడుదల చేసింది. మొత్తం 720 మార్కులకు నిర్వహించిన ఈ పరీక్షలో అభ్యర్థులు సాధించిన స్కోర్లు, ఆలిండియా ర్యాంకుల జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దేశ వ్యాప్తంగా ఆగస్టు 30న నిర్వహించిన నీట్ పీజీ పరీక్షకు 2,63,544 మంది హాజరు కాగా, జైపూర్‌లోని సీతాపుర పరీక్ష కేంద్రంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో పరీక్ష పూర్తిచేయలేకపోయిన అభ్యర్థులకు ఈ నెల 5న రీ-ఎగ్జామ్ నిర్వహించారు. ఈ పునఃపరీక్షకు 2,416 మంది హాజరయ్యారు. కాగా, ఈ ఏడాది ఫలితాల్లో రోల్ నంబర్ 26661005596 కలిగిన అభ్యర్థి 641 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఫలితాలతోపాటే వివిధ కేటగిరీల అర్హత కటాఫ్ మార్కులను బోర్డు ఖరారు చేసింది. జనరల్, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు 50 పర్సంటైల్‌ను అర్హతగా నిర్ణయించగా 262 మార్కులు, జనరల్-దివ్యాంగుల(పీడబ్ల్యూబీడీ) కేటగిరీకి 45 పర్సంటైల్‌తో 244 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ/బీసీ(రిజర్వ్‌డ్ దివ్యాంగులతో కలిపి) కేటగిరీలకు 40 పర్సంటైల్‌తో 226 మార్కులను కట్ట?ఫగా నిర్ధారించారు. నెగెటివ్ మార్కుల విధానం అమలులో ఉండటంతో దేశవ్యాప్తంగా చివరి ర్యాంకు 2,65,934 వద్ద ముగియగా, అతి తక్కువ స్కోరు మైనస్ 19(-19) మార్కులుగా నమోదైంది. బోర్డు విడుదల చేసిన మెరిట్ జాబితాలో అభ్యర్థుల పేర్లు, రాష్ట్రాల కేటాయింపులు లేకుండా కేవలం రోల్ నంబర్ల క్రమంలో ఆలిండియా ర్యాంకులను మాత్రమే పొందుపరిచారు. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ వ్యక్తిగత స్కోర్ కార్డులను అక్టోబరు 1 నుంచి ఎన్‌బీఈఎంఎస్ అధికారిక పోర్టల్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు అప్‌డేట్.. పంపిణీ విధానంలో కీలక మార్పు

(సువార్త ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పంపిణీ విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) పరిధిలోని లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వ వాటాను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాను మాత్రం యథావిధిగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి నగదు రూపంలో అందజేస్తారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే పంపాలన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మార్పు రాష్ట్రంలోని సుమారు 9.34 లక్షల మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు వర్తించనుంది. ఉదాహరణకు, నెలకు రూ. 4,000 పింఛన్ పొందుతున్న వృద్ధులకు కేంద్రం వాటా అయిన రూ. 200 వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. మిగిలిన రూ. 3,800 మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దే నగదు రూపంలో పంపిణీ చేస్తుంది. రాష్ట్రంలో మొత్తం 62 లక్షల మంది ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులు ఉండగా, వారిలో కేవలం ఎన్ఎస్ఏపీ పరిధిలోకి వచ్చే 9.34 లక్షల మందికి మాత్రమే ఈ నూతన విధానం వర్తిస్తుంది. మిగిలిన 53 లక్షల మంది లబ్ధిదారులు తమ పూర్తి పింఛను మొత్తాన్ని ఎప్పటిలాగే తమ ఇంటి వద్దే నగదు



రూపంలో అందుకుంటారు. కేంద్రం వాటా నిధులు సజావుగా జమ అయ్యేందుకు లబ్ధిదారులు తమ ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలను క్రియాశీలకంగా ఉంచుకోవాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఖాతాలో నగదు జమ అయిన వెంటనే లబ్ధిదారుల ఫోన్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని అధికారులు స్పష్టం చేశారు.

సాయికృష్ణ లాకప్ డెత్ కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం



ఢిల్లీ,(సువార్త ప్రతినిధి): విజయవాడలో కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏపీ హైకోర్టులో ఈ కేసు విచారణలపై స్టే విధించాలన్న అంశాన్ని గురువారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అలాగే ఏపీ హైకోర్టులో సాయికృష్ణకేసును సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలన్న ఆదేశాలను కూడా గురువారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ కేసును సుప్రీంకోర్టులో జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం పైవిధంగా స్పందించింది. సాయికృష్ణ కేసుకు సంబంధించి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, విచారణ పూర్తయి తీర్పు దశలో ఉన్న కేసు వివరాలు గురువారం ఉదయం 10.30 గంటలకు తమ ముందు ఉంచాలని పిటిషనర్లతోపాటు ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టులో విచారణ ఏ దశలో ఉందో తెలుసుకున్న తరువాత మళ్లీ ఆదేశాలిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. లంచ్ బ్రేక్ తరువాత సాయికృష్ణ అదృశ్యం కేసులో.. హైకోర్టు విచారణలో ఉన్న కేసుల వివరాలను జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ఉంచారు. మృతుడు సాయికృష్ణ తల్లి ఈ కేసును సీబీఐకి అప్పగించాలన్న పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు వాయిదా పడిందని ఈ సందర్భంగా ధర్మాసనం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లింది. సాయికృష్ణ హెబియస్ కార్పస్, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని దాఖలైన ఐఏలపై తీర్పు వాయిదా వేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు వెల్లడించారు. రాష్ట్ర హైకోర్టు ఏయే పిటిషన్లపై తీర్పు వాయిదా వేసిందో స్పష్టమైన వివరాలు గురువారం ఉదయానికి తమకు అందించాలని వారిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ఆదేశించింది. గురువారం ఉదయం తొలి కేసుగా దీనిని తీసుకుని విచారిస్తామని పేర్కొంది. ఉదయం విచారణ సందర్భంగా ఇచ్చిన మధ్యంతర ఆదేశాలు కొనసాగించాలా? లేదా? అన్న విషయంపై రేపు తమ నిర్ణయాన్ని వెలువరిస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది.

ఈ రోజు ఉదయం ఈ కేసు విచారణ సందర్భంగా కస్టడీలో సాయికృష్ణ అదృశ్యం కావడం, ఆధారాలు ధ్వంసం కావడంపై ఏపీ పోలీసులు, డీజీపీ తీరును జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించిన మూర్తి సమాచారాన్ని సెప్టెంబర్ 30వ తేదీ నాటికి సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్టోబర్ 12వ తేదీకి ఈ కేసు తదుపరి విచారణను జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం వాయిదా వేసింది.

ఫిబ్రవరిలో ఉప ఎన్నిక



హైదరాబాద్/సంగారెడ్డి (సువార్త ప్రతినిధి):అనర్హత వేటుకు సంబంధించి దానం నాగేందర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేయడంతో ఖైరతాబాద్ స్థానానికి ఉప ఎన్నిక ఖాయమైంది. దానం నాగేందర్‌పై అనర్హత కేసుకు సంబంధించిం హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయిందని, ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించాలంటూ ఎన్నికల కమిషన్‌కు స్పీకర్ ప్రసాద్‌కుమార్ లేఖ పంపాల్సి ఉంది. ఈమేరకు లేఖను స్పీకర్ శుక్రవారం ఈసీకి పంపనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఖైరతాబాద్ ఉప ఎన్నికకు లైన్ క్లియర్ కానుంది. అయితే రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ నవంబరు 9న పూర్తి కానుంది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయితే కానీ.. ఉప ఎన్నిక నిర్వహించడానికి వీలుండదని ఎన్నికల సంఘం అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి లేదా మార్చిలో జరిగే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటుగా ఖైరతాబాద్ ఉప ఎన్నికనూ ఈసీ నిర్వహించనున్నట్లు చెబుతున్నారు. అయితే ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఫలితం.. వచ్చే సార్వత్రిక ఎన్నికలనూ ప్రభావితం చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలూ.. ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. గెలుపే ప్రాతిపదికన అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తున్నాయి.

అనర్హత వేటే దానంకు కలిసొస్తుందా?

2023 ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్.. ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారంగా అయితే 2028 నవంబరులో జరుగుతాయి. ఉప ఎన్నికలో ఎవరు గెలిచినా.. ఎమ్మెల్యే పదవి రెండేళ్ల పాటే ఉంటుంది. పునర్విభజన జరిగితే.. నియోజకవర్గం ఎన్ని ముక్కలవుతుందో తెలియదు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిత్వం కోసం దానంతో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎవరూ పోటీ పడేందుకు ఆసక్తి చూపట్లేదు. దీంతో ఆయన అభ్యర్థిత్వం ఖరారైనట్లేనని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. కాంగట?ప్రలో చేరిన దగ్గరి నుంచీ దానం నాగేందర్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతూనే ఉన్నా.. అది ఇంతవరకు కార్యరూపమైతే దాల్చలేదు. ఆయనపై అనర్హత కేసు పెండింగ్‌లో ఉండటం వల్ల ఈ అంశాన్ని అధిష్ఠానం పరిశీలనలోకి తీసుకోలేదు. అయితే ఇప్పుడు ఉప ఎన్నికలో గెలిస్తే నాగేందర్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తామన్న సంకేతం ఇవ్వాలన్న ఆలోచనలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఉప ఎన్నికలకు ముందే కాపు సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తామని ప్రకటించాలన్న ప్రతిపాదనా పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా అనర్హత వేటు అంశం.. దానంను మంత్రివర్గం రేసులోకి తీసుకువచ్చిందన్న చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తోంది.

హ్యాపీగా.. జాలీగా..!



హైదరాబాద్(సువార్త ప్రతినిధి): హైదరాబాద్ నగర పర్యాటకం త్వరలో కొత్త పుంతలు తొక్కనుంది. ఇప్పటివరకు సొంత వాహనాలు, ఆటోలు, క్యాబ్‌ల్లో సిటీ టూరిజాన్ని తిలకించిన సందర్శకులు మరికొద్ది రోజుల్లో పర్యాటకశాఖ బస్సుల్లో పర్యటించే అవకాశం లభించనుంది. ఈ మేరకు తెలంగాణ టూరిజం డెవలప్?మెంట్ కార్పొరేషన్ ఓపెన్‌టాప్ బస్సులను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుండడం ఆసక్తికరంగా మారింది.- రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం పర్యాటకానికి పెట్టింది పేరు అని చెప్పడంలో ఎలాంటి సందేహమూ లేదు. నిజాం రాజుల పాలనలో ఇక్కడ నిర్మితమైన కట్టడాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చార్మినార్, గోల్కొండ ప్రదేశాల తోపాటు ఆహ్లాదకరమైన పార్కులు, ఆధ్యాత్మిక ఆలయాలు, స్థలాలు, హుస్సేన్‌సాగర్ బోటింగ్ ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తుంటాయి. అయితే ఆయా ప్రదేశాలకు ఒకే వాహనంలో వెళ్లి వచ్చే అవకాశం లేకపోవడంతో చాలామంది కొన్ని చోట్లకే వెళ్తున్నారు.

గతంలో హాప్ ఆన్-హ్ష?ప ఆఫ్ బస్సులు

రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2015 మే 31న పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా హాప్ ఆన్-హ్ష?ప ఆఫ్ బస్సులను ప్రారంభించారు. 18, 26 సీట్లతో కూడిన 6 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రతి పది నిమిషాలకోసారి బస్సు నడిపించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రారంభం నుంచి దాదాపు ఏడాదిపాటు రద్దీతో నడిచిన బస్సులు తర్వాత క్రమంలో సందడి తగ్గింది. బస్సుల నిర్వహణ భారంగా మారడంతో టూరిజం కార్పొరేషన్ వాటిని నిలిపివేసింది. దీంతో అప్పటి నుంచి ప్రైవేట్ వాహనాల ద్వారానే చాలామంది పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు.

నరికొత్తగా ఓపెన్‌టాప్ బస్సులు

హైదరాబాద్ సిటీ టూరిజంలో ఎన్నడూ లేని విధంగా ఓపెన్‌టాప్ బస్సులను తీసుకొస్తున్నారు. పర్యాటకుల సందర్శనను మరింత సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా మార్చేందుకు డబుల్ డెక్కర్ ఓపెన్‌టాప్ హాప్ ఆన్- హాప్ ఆఫ్ బస్సుల నిర్వహణకు సంబంధించి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)ని కార్పొరేషన్ ఇటీవల పిలిచింది.

ఈ టెండర్లు/బిడ్లు సమర్పించేందుకు ఆర్ఎఫ్?పీ గురువారం ముగిసింది. సుమారు రూ.2.50 కోట్లతో 2 ఓపెన్‌టాప్ బస్సులను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో అప్పర్‌డెక్ (పైభాగం) ఓపెన్‌టాప్‌తో ఉండగా.. లోయర్ డెక్ అద్దాలతో ఏసీతో ఉండనుంది. కాగా, పర్యాటకుల కోసం ప్రత్యేకంగా గైడ్, మైక్రోఫోన్ సిస్టమ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, ఎల్ఈడీ లైటింగ్, సీసీ టీవీ కెమెరాలు ఉండనున్నాయి. ఆహ్లాదకర వాతావరణంలో రాత్రిపూట నగర అందాలను తిలకించేందుకు చర్యలు తీసుకుంటుంది. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు, గోల్కొండ కోట, హైటెక్‌సిటీ, సైబర్‌టవర్స్, దుర్గం చెరువు, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాలను చూపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సెప్టెంబర్ 27 నుంచి 6 బస్సులు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 27 నుంచి హెచ్ఎండీఏకు చెందిన 6 డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులు ఇప్పటికే హెచ్ఎండీఏ, కార్పొరేషన్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. వరల్డ్ టూరిజం డే రోజున బస్సులను రోడ్లపైకి తీసుకొచ్చి పర్యాటకులను అలరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

2029నాటికి ఐదు గిగావాట్ల డేటా సెంటర్లు!

హైదరాబాద్,(సువార్త ప్రతినిధి): రాష్ట్రంలో కృత్రిమ మేధ, క్లౌడ్, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే హైదరాబాద్‌లో 2029 నాటికి 5 గిగావాట్ల డేటా సెంటర్ల సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం నగరంలో దాదాపు 300 మెగావాట్ల డేటా సెంటర్ల సామర్థ్యం ఉండగా, మరో 2 గిగావాట్ల సామర్థ్యం అభివృద్ధి దశలో ఉందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చందనవెల్లిలో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేసిన ఇండియా సౌత్ సెంట్రల్ డేటా సెంటర్ రీజియన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2029 నాటికి ఏఐ, డిజిటల్ మౌలిక వసతుల రంగంలో సుమారు 30 బిలియన్ డాలర్ల(సుమారు 30 వేల కోట్లు) వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. మైక్రోస్?ష్టతో రాష్ట్రానికి రెండు దశాబ్దాలకు పైగా సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్‌లో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రస్తుతం 12 గిగావాట్ల సామర్థ్యానికి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, వీటికి కావాల్సిన విద్యుత్, నీటి వనరుల లభ్యతను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

వెల్లుల్లి ప్రయోజనాలు



(సువార్త ప్రతినిధి): వెల్లుల్లిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ లాంటివి మానవళికి శాపంగా మారాయి. ఒక చిట్కాతో స్ట్రోక్ కు దూరం గా ఉండవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎలాంటి బ్రహ్మ పదార్థాలు అక్కర్లేదని, నిత్యం వంటింట్లో కనిపించే వెల్లుల్లితోనే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందు లో ఉండే అల్లిసిన్ అనే క్రియాశీలక పదార్థం ఉంటుంది. లిపిడ్ ప్రొఫైల్స్, గ్లైసెమిక్ ఇండెక్స్, రక్తపోటు, ఆక్సీకరణ ఒత్తిడి వంటి వాటిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడ డంలో వెల్లుల్లి ఎంతో దోహదవడుతుంది. గుండె మొత్తం వనితీరును మెరుగుపరచడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో వెల్లుల్లి మనకు ఎంతో ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడతాయి. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె పనితీరు మెరుగుపడడంతో పాటు గుండె కండరాలు బలంగా తయారవుతాయి. వెల్లుల్లి తీసుకుంటే రక్తపోటును.. కొలెస్ట్రాల్ నియంత్రణకు సహకరిస్తుంది. అదే విధంగా గుండె నాళాల్లో రక్త ప్రసరణ సులభంగా జరిగేలా చూడటంతో పాటుగా పలు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. వెల్లుల్లి అనారోగ్య సమస్యలను తగ్గించి ఆయుష్షును పెంచుతుంది. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది.వెల్లుల్లి వినియోగం పైనా పలు సూచనలు చేస్తున్నారు. రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తీసుకోవడం వల్ల మీ రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వెల్లుల్లితో మేధస్సు పెరుగు తుంది. కంఠస్వరం మెరుగవుతుంది. రాత్రి పూట వెల్లుల్లి తీసుకోవడం రక్తపోటు (బీపీ) ను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణ మెరుగు పరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ (ఎణూ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఎణూ) స్థాయిలను పెంచడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి సమయంలో గుండెపై ఒత్తిడి తక్కువగా ఉండే సమయంలో వెల్లుల్లి ప్రభావం చూపి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి రక్తప్రసరణ సాఫీగా సాగేలా చేయడంలో కూడా వెల్లుల్లి మనకు సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఈస్టర్ ఆదివారం నాటి మారణకాండ కేసులో 15 మందికి శిక్ష విధించిన శ్రీలంక కోర్టు..



(సువార్త ప్రతినిధి): శ్రీలంకలో 2019 ఈస్టర్ ఆదివారం నాడు జరిగిన ఘోరమైన బాంబు దాడుల ఘటనలో 270 మంది మరణించారు. ఈ ఘటనలో తమ పాత్రకు గాను పదిహేను మంది దోషులుగా తేలారు. రెండు క్యాథలిక్ చర్చిలు, ఒక ప్రొటెస్టంట్ చర్చి మరియు మూడు విలాసవంతమైన పర్యాటక హోటళ్లపై జరిగిన ఈ సమన్వయ దాడులలో 500 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడులను ఇస్లామిస్ట్ తీవ్రవాదులు చేశారని దర్యాప్తు అధికారులు తెలిపారు. మంగళవారం హైకోర్టు ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం పద్నాలుగు మందిని అన్ని అభియోగాలలో దోషులుగా నిర్ధారించగా, పదిహేనవ నిందితుడిని కొన్ని అభియోగాలలో మాత్రమే దోషిగా తేల్చింది. తొమ్మిది మంది నిర్దోషులుగా విడుదల కాగా, కేసు ముగియక ముందే ఒకరు కస్టడీలో మరణించారు. బీబీసీ కథనం ప్రకారం, శిక్ష విధించడానికి ముందే కోర్టు వాయిదా పడింది. శ్రీలంక రోమన్ కాథలిక్ చర్చి ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. లక్ష్యంగా చేసుకున్న కొలంబోలోని సెయింట్ ఆంథోనీస్ చర్చి పూజారి ఫాదర్ జూడ్ ఫెర్నాండో ఏఎఫ్‌పీతో మాట్లాడుతూ, "చివరకు మాకు న్యాయం జరిగింది... ఈ స్థాయికి రావడానికి చాలా కాలం పట్టింది" అని అన్నారు.ఆత్మాహుతి దాడులకు సహకరించినందుకు, హత్య, ఉగ్రవాదానికి కుట్ర, ఆయుధాలు కలిగి ఉండటం వంటి ఆరోపణలతో సహా, 2021లో అనుమానితులపై రికార్డు స్థాయిలో 23,270 అభియోగాలు దాఖలు చేయబడ్డాయి. మృతులలో ఎక్కువ మంది శ్రీలంక వాసులే, వారిలో చాలామంది పిల్లలు ఉన్నారు. అయితే, మరణించిన 45 మంది విదేశీయులలో ఎనిమిది మంది బ్రిటన్‌కు చెందినవారు కూడా ఉన్నారు. గత ఏడేళ్లుగా దేశంలోని క్రైస్తవులు న్యాయం, సమాధానాల కోసం అన్వేషిస్తూనే ఉన్నారు. ఈ దాడులకు కారణమైన జాతీయ భద్రతా వైఫల్యాలకు మాజీ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన బాధ్యుడని తేలడంతో, బాధితులకు మిలియన్ల పౌండ్ల పరిహారం చెల్లించాలని 2023 నాటి తీర్పు ఆయనను ఆదేశించింది.తమ వైఫల్యాలకు గాను గత నెలలో ఇద్దరు మాజీ అధికారులకు మరణశిక్ష విధించగా, శ్రీలంకలో సాధారణంగా ఈ శిక్షలను యావజ్జీవ కారాగార శిక్షగా మారుస్తారు.

ఒకే రోజులో నార్త్ కరోలినా చర్చి ద్వారా 458 మందికి బాప్తిస్మం



(సువార్త ప్రతినిధి): నార్త్ కరోలినాలోని ఒక చర్చి ఒక్క రోజులో 458 మందికి బాప్తిస్మం ఇచ్చింది. రాష్ట్ర పశ్చిమ ప్రాంతంలోని ఏడు ప్రదేశాలలో సమావేశమయ్యే బిల్ట్‌మోర్ చర్చి, సెప్టెంబర్ 13న ఫ్లెచర్‌లోని ఒక సరస్సు వద్ద సామూహిక బాప్తిస్మాల కోసం సమావేశమైంది. ఈ కార్యక్రమం ఒక వార్షిక సంప్రదాయంగా మారింది; గత సంవత్సరం 389 మందికి, అంతకు ముందు సంవత్సరం 279 మందికి బాప్తిస్మాలు జరిగాయి. పాస్టర్ బ్రూస్ ఫ్రాంక్ ఒక ఫేస్‌బుక్ పోస్ట్‌లో ఇలా అన్నారు: "ఈరోజు బిల్ట్‌మోర్ చర్చిలో 458 మంది బాప్తిస్మం ద్వారా యేసుపై విశ్వాసం ప్రకటించడం చూడటం ఎంతటి ఆధిక్యత మరియు ఆనందం. రక్షించే దేవుడు మరియు పంచుకునే సంఘం ఉన్నందుకు కృతజ్ఞతలు." హాజరైన వారి నుండి "లెక్కలేనన్ని అద్భుతమైన కథలు" ఉన్నాయని పాస్టర్ డెవిన్ గోయిన్స్ క్రిస్టియన్ పోస్ట్‌కు తెలిపారు. వారి పిల్లలు బాప్తిస్మం తీసుకోవాలని కోరుకోవడంతో, తల్లిదండ్రులు కూడా తీసుకోవడానికి ప్రోత్సహించబడటం, మరియు వీల్‌చైర్ వినియోగదారులను అదనపు సహాయంతో సరస్సులోకి తీసుకువెళ్లి ముంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ విశ్వాసంలో ఆ అడుగు వేయడానికి సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి చర్చి సిబ్బంది వారితో మాట్లాడారు. ఈ సామూహిక బాప్తిస్మాలను చూడటం "మన మధ్య పనిచేస్తున్నందుకు మరియు మన స్థానంలో యేసు మరణించినందుకు దేవుడిని స్తుతించడానికి మరియు వేడుక చేసుకోవడానికి ఒక అవకాశాన్ని" కల్పించిందని ఆయన అన్నారు. యేసు అనుచరులు కాని చాలా మంది అతిథులు కూడా తమ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు దీని అర్థం ఏమిటో తెలుసుకున్నారు. బిల్ట్‌మోర్ చర్చి సోషల్ మీడియాలో ఇలా పోస్ట్ చేసింది: "బాప్తిస్మం ద్వారా తమ తదుపరి అడుగు వేసి, తమ పాత జీవితం పోయిందని, యేసు ద్వారా తాము నూతనపరచబడ్డామని బహిరంగంగా ప్రకటించిన 458 మందిని మేము అభినందిస్తూనే ఉన్నాము. దేవుడు కార్యాలు చేస్తున్నాడని, జీవితాలు మారుతున్నాయని, మరియు అది ఎల్లప్పుడూ అభినందించదగినదని ఇది ఎంత అద్భుతమైన జ్ఞాపిక! యేసు, నీకు ధన్యవాదాలు!"

ఉపాధి' అక్రమార్కులకు చెక్!



అమరావతి, (సువార్త ప్రతినిధి): ఉపాధి హామీ మెటీరియల్ నిధులు రూ.20 కోట్ల స్వాహా యత్నానికి అధికారులు చెక్ పెట్టారు. జూలై 6న 'ఒకే ఒక్కడు రూ.20 కోట్లకు టెండర్!' శీర్షికన వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉపాధి పథకం సోషల్ ఆడిట్ డైరెక్టర్, నెల్లూరు డ్వామా పీడీలను దీనిపై విచారణ చేపట్టాలని ఆదేశించడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడింది. తప్పుడు రికార్డులు సృష్టించి రూ.20 కోట్లకు పైగా బిల్లులు చేసి, నిధుల కోసం అక్రమార్కులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రూ.2.41 కోట్లను ఆయా అకౌంట్లకు మళ్లించుకున్నారు. నెల్లూరు డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, డ్వామా అధికారులు ఆయా అకౌంట్లకు మళ్లించిన సొమ్ము రికవరీకి ప్రయత్నించారు. దీంతో ఇప్పటివరకు రూ.1.09 కోట్లు రికవరీ అయ్యాయి. మిగిలిన మొత్తం చెల్లించాలని అక్రమార్కులపై ఒత్తిడి పెంచారు. దీంతోపాటు తప్పుడు బిల్లులు, తప్పుడు ఎంబుక్‌లతో రికార్డు చేసిన రూ.20 కోట్ల బిల్లులను నిర్వీర్యం చేశారు. నిధులను చాకచక్యంగా రికవరీ చేసిన నెల్లూరు డ్వామా అధికారులను కమిషనర్ కృష్ణతేజ అభినందించారు.

జరిగిందిలా.....

నెల్లూరు జిల్లాలోని దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి, రాపూరు, దగదర్తి, చిల్లకూరు, గూడూరు, కోవూరు, కొడవలూరు, నెల్లూరు రూరల్ మండలాల్లో పాఠశాలల ప్రహరీగోడల నిర్మాణాలు చేపట్టేందుకు నెల్లూరు సమగ్రశిక్ష కార్యాలయంలో పనిచేసే ఓ కాంట్రాక్టు ఉద్యోగి నకిలీ మంజూరీలు సృష్టించాడు. ఆయా మండలాల్లో సుమారు రూ.20 కోట్ల మేర ప్రహరీ గోడల నిర్మాణాలు ఉపాధి మెటీరియల్ నిధులతో చేపట్టేందుకు కలెక్టర్ పనులు మంజూరు చేసినట్లు ఫేక్ అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్‌లు పుట్టించారు. నిర్మాణాలు చేపట్టకుండానే ఎంబుక్‌లు రికార్డు చేశారు. ఆ ఎంబుక్‌లపై ఇంజనీర్ల సంతకాలు ఫోర్జరీ చేశారు. ఉపాధి పథకానికి ప్రోగ్రాం అధికారిగా ఉన్న ఎంపీడీఓల లాగిన్‌లోకి జొరబడి చెల్లింపులు కూడా చేసేశారు. కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ఆ ఉద్యోగికి సహకరించారు.

చేతులు దులుపేసుకున్న సమగ్రశిక్ష

సమగ్ర శిక్ష పేరుతో ఆ శాఖలో పనిచేసే ఉద్యోగి ఉపాధి హామీ మెటీరియల్ నిధులు దోచుకునేందుకు పావులు కదిపితే సమగ్ర శిక్ష అధికారులు ఆ కాంట్రాక్టు ఉద్యోగిని తొలగించి, తమ శాఖలో ఎలాంటి తప్పులు జరగలేదని చేతులు దులుపుకున్నారు. అయితే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మాత్రం దీనికి కారణమైన కొంతమంది సిబ్బందిపై చర్యలు తీసుకుంది. మరికొంతమందిపై వేటుకు రంగం సిద్ధం చేసింది. పూర్తి సొమ్ము రికవరీ చేసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

పోలీసింగ్‌కు మరింత పదును!

అమరావతి(సువార్త ప్రతినిధి): రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరంలో కొత్తగా పోలీస్ కమిషనరేట్లను ఏరాటు చేయాలని ప్రతిపాదించింది. పెరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న నేరాల స్వరూపం, సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, ట్రాఫిక్, డ్రగ్స్ వంటి సవాళ్లను దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాంతాల్లో పోలీస్ వ్యవస్థను ఒకే కమాండ్ కిందకు తీసుకురావాలని నిర్ణయించింది. ఐజీ/డీఐజీ స్థాయి అధికారిని కమిషనర్‌గా నియమించడంతోపాటు జోన్లు, సబ్‌డివిజన్ల వారీగా డీసీపీలు, ఏసీపీలకు బాధ్యతలు అప్పగించేలా ప్రతిపాదన రూపొందించింది. కమిషనరేట్ వ్యవస్థలో శాంతిభద్రతలతోపాటు నేరాలు, ట్రాఫిక్, మహిళా పోలీసింగ్, సైబర్ నేరాలు, రికార్డులు, ఐటీ, కమాండ్ కంట్రోల్ వంటి విభాగాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు. కమిషనరేట్ ఉన్నతాధికారికి ఎగ్జిక్యూటివ్ మేజిస్టీరియల్ అధికారాలు కల్పించాలని ప్రతిపాదించారు.

తిరుపతికి నాలుగు జోన్లు

తిరుపతి కమిషనరేట్‌ను తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీసిటీ.. నాలుగు జోన్లుగా విభజించాలని ప్రతిపాదించారు. కమిషనర్‌గా ఐజీ/డీఐజీ స్థాయి అధికారిని నియమించనున్నారు. తిరుమల జోన్‌లో ఒక సబ్‌డివిజన్, 3 పోలీస్ స్టేషన్లు.. తిరుపతి జోన్‌లో 2 సబ్‌డివిజన్లు, 11 స్టేషన్లు.. శ్రీకాళహస్తి జోన్‌లో 2 సబ్‌డివిజన్లు, 14 స్టేషన్లు.. శ్రీసిటీ జోన్‌లో 2 సబ్‌డివిజన్ల పరిధిలో 21 స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



రాప్తాడు, (సువార్త ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దడాల సుబ్బారావు కోరారు. రాప్తాడు మండలం హంపాపురంలో సీపీఎం బృందం పర్యటించింది. గ్రామంలోని రైతుల పంట పొలాలను పరిశీలించి, ఎల్‌నినో ప్రభావంతో జరిగిన నష్టం, పంటలకు చేసిన పెట్టుబడుల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దడాల సుబ్బారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప మాట్లాడుతూ వేరుశనగ, టమాటా, కంది, నవధాన్యాల పంటల్లో పచ్చదనం కనిపిస్తున్నప్పటికీ కాయలు కాసే పరిస్థితి లేదన్నారు. రైతు నాగేష్ వేరుశనగ, టమాటా పంటల కోసం రూ.1.70 లక్షలు పెట్టుబడి పెట్టగా దాదాపు 90 శాతం నష్టం వాటిల్లిందని తెలిపారు. సకాలంలో వర్షాలు పడక పంటల సీజన్ తప్పిపోవడంతో ఇక వర్షాలు కురిసినా పంటలు కోలుకునే పరిస్థితి లేదన్నారు.పంటలను కాపాడుకునేందుకు నాగేష్ లక్షల రూపాయలు ఖర్చు చేసి పొలంలో 600 అడుగులకు పైగా బోరు వేసినా ఒక్క చుక్క నీరు కూడా పడలేదని తెలిపారు. ఇంత నష్టం జరిగినా ప్రభుత్వం రైతులను ఆదుకునే పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. జిల్లాలో పలువురు రైతులు వివిధ పంటలు సాగు చేసి బోర్లు వేసి నీరు పడక నష్టపోయారని అన్నారు.పంట నష్టపోయిన రైతులందరి రుణాలను మాఫీ చేయాలని, కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి పనులను విస్తృతంగా కల్పించాలని, కౌలు రైతులకు నష్టపరిహారం అందించాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. దానిమ్మ, చీనీ, మామిడి తోటల రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బాలరంగయ్య, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు టి. రామాంజనేయులు, మండల కార్యదర్శి పోతులయ్య, రైతులు నాగేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వచ్చిన స్నేహితుడు



(సువార్త ప్రతినిధి): ఈ ఉపమానాన్ని యేసుప్రభువు "ప్రభువా, మాకు ప్రార్థన చేయనేర్పుము" అని శిష్యులు అడిగినప్పుడు, పరలోక ప్రార్థన నేర్పిన తర్వాత చెప్పారు.

1. సమయము మరియు అవసరము

అర్ధరాత్రి: యూదుల సంస్కృతిలో పగటిపూట ఎండ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రయాణీకులు రాత్రిపూట ప్రయాణం చేసేవారు. అర్ధరాత్రి రావడం ఆ కాలంలో అసాధారణం ఏమీ కాదు.

అతిథి మర్యాద: ఇశ్రాయేలీయులకు అతిథిని ఆదరించడం ఒక పవిత్రమైన బాధ్యత. ఇంట్లో ఆహారం లేకపోవడం ఆ యజమానికి అవమానకరం. అందుకే తన స్నేహితుని దగ్గరకు వెళ్ళాడు.

2. సిగ్గులేని పట్టుదల

అడ్డంకులు: తలుపు వేసి ఉంది, పిల్లలు పక్కన పడుకొని ఉన్నారు, లేవడం ఇష్టం లేదు.

హేతువు : ఇక్కడ వాడబడిన గ్రీకు పదం "ఔఖఅనవఱఖ". దీని అర్థం 'సిగ్గులేకపోవడం' లేదా 'మొండి పట్టుదల'. స్నేహితుడైనందుకు కాకపోయినా, అతని పట్టుదల (మొండితనం) చూసి అయినా లేచి ఇస్తాడు.

ఆత్మీయ పాఠం: ప్రార్థనలో మనం విసుకక, దేవుని సన్నిధిలో పట్టుబట్టాలి.

3. దేవుని స్వభావం స్నేహితుని కంటే గొప్పవాడు

ఈ ఉపమానం దేవునిని ఆ నిద్రపోతున్న స్నేహితునితో పోల్చడం లేదు, కానీ వ్యత్యాసాన్ని చూపిస్తోంది

ఆ స్నేహితుడు విసుగు చెందాడు, కానీ దేవుడు ఎన్నడూ నిద్రపోడు, కునుకడు.

ఆ స్నేహితుడు బలవంతం మీద ఇచ్చాడు, కానీ దేవుడు అడిగే వారికి కృపతో ఇచ్చే తండ్రి.

అసంపూర్ణమైన మనుషులే పట్టుబడితే సహాయం చేసినప్పుడు, సంపూర్ణ ప్రేమామయుడైన దేవుడు ఇంకెంతగా సహాయం చేస్తాడు!

4. అడుగుడి – వెదకుడి – తట్టుడి

ఈ ఉపమానం ముగిస్తూ యేసు మూడు ఆజ్ఞలు ఇచ్చారు:

1. అడుగుడి (Ask): మన అవసరాన్ని నోరు తెరిచి అడగాలి.

2. వెదకుడి (ఖవవన): దేవుని చిత్తం కోసం అన్వేషించాలి.

3. తట్టుడి (ఖఅశీఎన): జవాబు వచ్చేవరకు పట్టుదలతో ఉండాలి.

లోతైన సత్యాలు

1. మధ్యవర్తిత్వం: ఆ స్నేహితుడు తన కోసం రొట్టెలు అడగలేదు, తన దగ్గరకు వచ్చిన 'మరొకరి' కోసం అడిగాడు. ఇతరుల కోసం ప్రార్థించడం దేవునికి ఎంతో ఇష్టం.

2. అవసరత గుర్తించడం: మన దగ్గర ఏమీ లేదని ఒప్పుకున్నప్పుడే మనం దేవుని దగ్గరకు వెళ్తాము. ఆ స్నేహితుడు "నా దగ్గర పెట్టడానికి ఏమీ లేదు" అని ఒప్పుకున్నాడు.

5. "ముగ్గురు స్నేహితులు" – ఒక గొప్ప పాఠం

ఈ ఉపమానంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు:

1. ప్రయాణీకుడు: ఆకలితో ఉన్న లోకానికి సాదృశ్యం.

2. మధ్యవర్తి (ఎశీర్): ప్రార్థించే విశ్వాసికి సాదృశ్యం.

3. యజమాని: సమస్తము కలిగిన దేవునికి సాదృశ్యం.

మనం కేవలం మన కోసం మాత్రమే కాదు, లోకంలో ఆకలితో (ఆత్మీయ ఆకలి) ఉన్న వారి కోసం దేవుని తలుపు తట్టే మధ్యవర్తులుగా ఉండాలి (యెహెజ్కేలు 22:30; 1 తిమోతి 2:1).

6. మూడు రొట్టెలు: త్రిత్వ దేవుని సంపూర్ణత

లూకా 11:5లో ఆ స్నేహితుడు "నాకు మూడు రొట్టెలు అప్పుగా ఇమ్ము" అని అడుగుతాడు. బైబిల్ పండితుల విశ్లేషణ ప్రకారం, ఈ 'మూడు' అనే సంఖ్య దేవుని సంపూర్ణతకు సాదృశ్యం.

. మూడు రొట్టెలు – తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ

మనం ప్రార్థనలో దేవుని తలుపు తట్టినప్పుడు, మనకు కేవలం ఒక చిన్న సహాయం మాత్రమే కాదు, త్రిత్వ దేవుని సంపూర్ణమైన తోడ్పాటు లభిస్తుంది:

తండ్రి అయిన దేవుడు: ఆయనే సమస్త ఆశీర్వాదాలకు మూలం. మన అవసరాలను తీర్చే యెహోవా ఈరే (ఆదికాండము 22:14).

కుమారుడైన యేసుక్రీస్తు: ఆయనే పరలోకము నుండి దిగివచ్చిన 'జీవాహారము'. ఆయన ద్వారానే మనకు నిత్యజీవం లభిస్తుంది (యోహాను 6:35).

పరిశుద్ధాత్ముడు: మన బలహీనతలలో సహాయం చేస్తూ, మనల్ని ఆదరించే ఆదరణకర్త (యోహాను 14:26).

దీ. దేహం, ప్రాణం, ఆత్మ

మనిషి కేవలం రొట్టె వల్ల మాత్రమే కాదు, దేవుని నోటి నుండి వచ్చే ప్రతి మాట వల్ల జీవిస్తాడు (మత్తయి 4:4).

మనకు శరీరానికి ఆహారం కావాలి, ప్రాణానికి శాంతి కావాలి, ఆత్మకు రక్షణ కావాలి. ఈ మూడు రొట్టెలు మనిషి యొక్క సంపూర్ణ తృప్తిని సూచిస్తాయి (1 థెస్సలొనీకయులకు 5:23).

జ. సిగ్గులేని పట్టుదల వల్ల కలిగే ఫలితం

ఈ ఉపమానంలో "అతడు లేచి అతనికి కావలసినవన్నియు ఇచ్చును" అని ఉంది (లూకా 11:8).

దేవుడు మనల్ని వట్టి చేతులతో పంపడు. మనం అడిగిన దానికంటే, ఊహించిన దానికంటే అత్యధికంగా ఆయన మనకు అనుగ్రహిస్తాడు (ఎఫెసీయులకు 3:20).

7. అత్యున్నతమైన బహుమతి: పరిశుద్ధాత్మ అనుగ్రహం

ప్రార్థన గురించి చెప్పిన "అర్ధరాత్రి వచ్చిన స్నేహితుడు" ఉపమానాన్ని యేసుప్రభువు ఒక గొప్ప వాగ్దానంతో ముగించారు.

ఖ. తండ్రి యొక్క కనికరం

పోలిక: భూలోకంలో ఉన్న తండ్రులు తమ పిల్లలకు అడిగినప్పుడు చేపకు బదులుగా పామును, గుడ్డుకు బదులుగా తేలును ఇవ్వరు కదా! (లూకా 11:11–12).

మనుషులమైన మనకే మన పిల్లల పట్ల అంత ప్రేమ ఉంటే, పరలోకపు తండ్రికి ఇంకెంత ప్రేమ ఉంటుంది! ఆయన మనకు హాని చేసేవి ఏవీ ఇవ్వడు (మత్తయి 7:11).

ఎ. శ్రేష్ఠమైన ఈవి

పరిశుద్ధాత్మ: మత్తయి సువార్తలో "శ్రేష్ఠమైన ఈవులు" అని ఉన్న చోట, లూకా సువార్తలో "పరిశుద్ధాత్మ" అని వ్రాయబడింది (లూకా 11:13).

రొట్టెలు, చేపలు మన శరీర ఆకలిని తీరుస్తాయి, కానీ పరిశుద్ధాత్ముడు మన ఆత్మను తృప్తి పరుస్తాడు. ఆయన మనకు లభించే అన్ని ఆశీర్వాదాల కంటే గొప్పవాడు (యోహాను 14:16–17).

ప్రార్థన – పరిశుద్ధాత్మ – సంబంధం

మనం ప్రార్థనలో పట్టుబట్టాలి (అర్ధరాత్రి స్నేహితుడి వలె) అని యేసు ఎందుకు చెప్పారు? ఎందుకంటే:

అభిషేకం: మనం అడిగే కొద్దీ పరిశుద్ధాత్మ అభిషేకం మనపై పెరుగుతుంది.


మధ్యవర్తిత్వం: మనం ఎలా ప్రార్థన చేయాలో తెలియనప్పుడు, పరిశుద్ధాత్ముడే మనలో ఉండి ప్రార్థన చేయిస్తాడు (రోమీయులకు 8:26).

శక్తి: ప్రార్థన ద్వారా పరిశుద్ధాత్మను పొందుకున్నప్పుడు, మనం లోకాన్ని జయించే శక్తిని పొందుతాము (అపొస్తలుల కార్యములు 1:8).

అడిగే వారికి మాత్రమే

షరతు: దేవుడు పరిశుద్ధాత్మను ఎవరికి ఇస్తాడు? "తన్ను అడుగువారికి" మాత్రమే ఇస్తాడు (లూకా 11:13).

మనం ఆత్మీయ ఆకలి కలిగి ఉంటేనే దేవుడు ఆ 'జీవజలాన్ని' మనకు అనుగ్రహిస్తాడు (యోహాను 7:37–39).



డేవిడ్ లివింగ్టన్

(సువార్త ప్రతినిధి): డేవిడ్ లివింగ్టన్ స్కాట్లాండ్లోని 'బ్లైస్టైర్' అనే స్థలంలో 1813 మార్చి 19వ తేదీన జన్మించెను. వీరిది చాలా బీదకుటుంబం. ఈయన తల్లిదండ్రులు చిన్న వయసులోనే ప్రభువును గూర్చి అనేక విషయములు నేర్పిరి. వాటిలో ప్రధానమైనది "యదార్థముగా ఉండుట!" ఎంత నష్టమైనను, కష్టమైనను ఫరవాలేదు కాని యథార్థముగా ఉండు అని అతని తల్లి, తండ్రి లివింగన్కు చెప్తూయుండే వారు. ఈయన చిన్న వయస్సులోనే ప్రభువుకు తన హృదయమును ఇచ్చెను. డేవిడ్ 10 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు దూది పరిశ్రమలో పని చేయటం మొదలు పెట్టెను. అనేక గంటలు కష్టపడి పనిచేసిన తరువాత పాఠశాలకు వెళ్ళివచ్చి అర్ధరాత్రి వరకు చదువుచుండెడివాడు. ఇతనికి భక్తుల పుస్తకములు చదువుట అనిన చాలా యిష్టము. ఇతనివద్ద అనేక పుస్తకములుండెడివి.

16 సంవత్సరముల వయస్సప్పుడు చైనా దేశమునకు మిషనెరీగా వెళ్ళిన "గాటల్ఫ్" అనే వ్యక్తియొక్క చరిత్రను చదివెను. అప్పటి నుండి తను కూడా చైనా వెళ్ళి, అచ్చటి ప్రజలకు క్రీస్తును గూర్చి చెప్పవలెనని తీర్మానించుకొనెను. తొమ్మిది సంవత్సరములు కష్టపడి దూది మిల్లులో పనిచేసిన పిదప డేవిడ్ ఒక వైద్యశాలలో చేరెను. తరువాత కొంత వైద్యవిద్యను నేర్చుకొని ఆఫ్రికా దేశమునకు మిషనెరీగా వెళ్ళగోరెను. డాక్టర్ రాబర్ట్ మొఫత్ అను మిషనెరీని కలుసుకొని ఆయన ద్వారా డేవిడ్ మూడు నెలలు ప్రయాణముచేసి ఆఫ్రికాకు చేరెను. వారి భాషను నేర్చుకొనెను. పిదప క్రీస్తును గురించి ఎన్నడూ వినని ప్రజలను చేరుటకు ఆ ఆఫ్రికా అరణ్యములో అనేక మైళ్ళు ప్రయాణము చేయుచు, ఎన్నో కష్టనష్టములను ఎదుర్కొనుచు సువార్తను అందించుచుండెను.

డేవిడ్ ఆఫ్రికాలో 9000 మైళ్ళు ప్రయాణము చేసి, సువార్తను ప్రకటించుచు, క్రీస్తు ప్రేమను గురించి వారికి బోధించెను. ఆ కీకారణ్యములలో తాను ప్రయాణిస్తుండగా అనేక నదులను, సరస్సులను, విక్టోరియా జలపాతాన్ని కనుగొన్న కీర్తి డేవిడ్కు దక్కింది. ఒక గుంపు పెద్దను కలిసి కొనుటకై 100 మైళ్ళు ప్రయాణము చేసి వెళ్ళెను. కొంతకాలమైన తరువాత ఆ గుంపు పెద్ద యొక్క కుమార్తెకు జబ్బుచేసెను. డేవిడ్ ఆమెకు మందులిచ్చి ప్రార్థన చేయగా ఆమెకు పూర్ణ ఆరోగ్యము చేకూరి బలపడెను. ఆ విషయం ఆ పెద్దకు చాలా ఆనందము కలుగజేసెను. అప్పటినుండి క్రీస్తును గురించి లివింగ్టన్ చెప్పిన దంతయు శ్రద్ధతో వినుచుండెను. చివరికి క్రీస్తును స్వరక్షకునిగా అంగీక రించెను. అందువలన డేవిడ్ ఆ గుంపు అంతటికి వాక్యము ప్రకటించగలిగెను. అనేక మంది జబ్బులు చేసినవారికి ఆయన మందులు ఇచ్చెను. కొంతమంది 100 మైళ్ళు దూరముకన్నా ఎక్కువ దూరము ప్రయాణము చేసి డేవిడ్ యొద్దకు వచ్చి మందులు తీసికొనుచుండెడివారు. మందుతోపాటు క్రీస్తు సువార్తను విని వెళ్ళుచుండెడివారు. ఆ అరణ్య మార్గములో ప్రజలకు సింహముల బెడద ఉండేది. ఒక దినమున డేవిడ్ మరియు కొందరు నడచి వెళ్తుండగా ఒక సింహము వారి మీదకు వచ్చెను. తన వద్దనుండిన తుపాకీ తీసికొని దానిని కాల్చబోయెను. అది ఆయన మీద పడెను. ఆయనతో ఉండిన వారందరు డేవిడ్ చనిపోయెనని తలంచిరి. కాని మరల తుపాకీ తీసికొని డేవిడ్ ఆ సింహమును చంపివేసెను. అయితే డేవిడ్ చేతి గూడ పట్టువదలి ఎంతో బాధపడెను. దేవుడే వారినందరిని సింహము నుండి తప్పించెను.

డేవిడ్ ఆఫ్రికాసేవకై బయలుదేరిన కొద్ది కాలంలోనే అచ్చట వాతావరణ పరిస్థితులు బాగోలేనందున భార్యను యింటికి పంపివేసెను. మరల 5 సంవత్సరముల తర్వాత లివింగ్టన్ తన భార్యను చూడగలిగెను. ఆమె అతనిని గుర్తు పట్టలేనంతగా అతని ముఖం ఎండకు పిడచకట్టి తోలువలె నల్లబడి యుండెను. చెట్టుకొమ్మలు పొడుచుకొని ఒక కన్ను పూర్తిగా కనబడకుండాపోయెను. రెండవ కన్ను బహుగా గాయపడెను. అటువంటి పరిస్థితులలో అనేక సంవత్సరముల తర్వాత అతడు తన భార్యను కలిసికొనెను గాని బహు కొద్దికాలంలోనే ఆమె చనిపోయెను. ఆమె సమాధి దగ్గర మోకరించి కన్నీటితో "నా యేసూ! నా రాజా! నా జీవితం, నా సమస్తం మరోసారి నీకు సమర్పించుకొంటున్నాను. నీ సేవ నిమిత్తం, నీ రాజ్యం నిమిత్తం తప్ప మరిదేనికి విలువనీయను" అని ప్రార్థించెను. డేవిడ్ మరల ఆఫ్రికాకు వెళ్ళి రెండు సంవత్సరములు సేవ చేసెను. ఆయన దినదినం క్రీస్తును గురించి వారికి బోధించుచుండెను. కొంతకాలమునకు ఆయన యొద్దనుండి ఎటువంటి సమాచారము లేనందున ఆయన ఏ సింహము నోటనో పడి చనిపోయెనని అమెరికా ప్రజలు తలంచిరి గాని ఆయనను వెదకుటకు ఆఫ్రికాకు వచ్చిన "స్టాన్లీ" అను యౌవనస్థుడు, తీవ్రమైన జ్వరముతో బాధపడుచున్న డేవిడు అరణ్యములో కనుగొని మందులిచ్చి పరామర్శించెను. కోలుకున్న తర్వాత డేవిడ్ మరెక్కువ సేవచేసెను. గాని తిరిగి తన దేశమునకు వెళ్ళి విశ్రాంతి తీసుకోలేదు.

డేవిడ్ ఒకరోజు మోకరించి "ప్రభువా! నీ వెక్కడికైనా నన్ను పంపు గాని నీవు నాతో రావాలి. ఏ భారమైనా నా మీద మోపు గాని నీవు నన్ను బలపరచాలి. ఏ కట్టు అయినా కట్టుగాని ఆ కట్టు నీ సేవకు, నీ హృదయానికి నన్ను దగ్గరగా లాగాలి" అని ప్రార్థించెను.

సువార్త అందని ఆ చీకటి ఖండములోని జనుల కొరకు డేవిడ్ 33 సంవత్సరములు పనిచేసెను. "ఈ లోక సంబంధమైన కష్టనష్టము లేమియు దేవుని సేవను విడుచునట్లుగా నిరుత్సాహ పరచనివ్వకుండా నా ప్రభువైన క్రీస్తు యేసునందు నన్ను నేను ప్రోత్సాహపరచుకొంటూ ముందుకు సాగుచుంటిని" అని లివింగ్టన్ చెప్పేవాడు. చివరకు తన 60 వ ఏట, అనగా 1873 మే 1వ తేదీన తెల్లవారుఝామున 4 గంటలకు తన మంచము ప్రక్కన మోకరించి ప్రార్థించుచున్న డేవిడ్ లివింగ్టన్ ఆఫ్రికా దేశములోని ఆత్మల కొరకు ఆరాటముతో విజ్ఞాపన చేస్తూ తన తుది శ్వాసను విడిచెను. డేవిడ్ ప్రార్థన ఫలితంగా ఆఫ్రికాలో బానిస వ్యాపారం నిషేధించబడింది. చీకటి ఖండమని పిలువబడిన ఆఫ్రికా అనేక మిషనెరీల ద్వారా నేటికి వెలిగించబడింది.

CAFO 2026 బాలల సంక్షేమ సదస్సు కోసం అట్లాంటాలో

రికార్డు స్థాయిలో సమావేసమైన 2,400 మంది క్రైస్తవ నాయకులు



(సువార్త ప్రతినిధి): అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు కనీసం 50 దేశాల నుండి 2,400 మందికి పైగా క్రైస్తవ బాల సంక్షేమ నాయకులు, జూఖీూ2026 ప్రారంభోత్సవం కోసం బుధవారం అట్లాంటాలో సమావేశమయ్యారు. ఈ వార్షిక సదస్సు యొక్క 22 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధిక హాజరు. క్రిస్టియన్ అలయన్స్ ఫర్ ఆర్ఫన్స్ (జూఖీూ) ఆధ్వర్యంలో, ఫస్ట్ బాప్టిస్ట్ అట్లాంటాలో మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సు సెప్టెంబర్ 25 వరకు కొనసాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బలహీన యువత మరియు కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి ఉత్తమ పద్ధతులను మెరుగుపరచడం కోసం ఇది విశ్వాస ఆధారిత కార్యకర్తలు, దత్తత తీసుకున్న కుటుంబాలు మరియు పరిచర్య అధిపతులను ఒకచోట చేర్చుతుంది. ఈ సంవత్సరం ఇతివృత్తం, "తక్కువ: తక్కువ కొమ్మలు, మెరుగైన ఫలం," నాయకులను వారి దీర్ఘకాలిక ప్రభావాన్ని పెంచడానికి, కార్యక్రమాలను నిరంతరం విస్తరించడం కంటే, లోతు మరియు ఉద్దేశపూర్వకతపై దృష్టి సారించి, వారి ప్రయత్నాలను క్రమబద్ధీకరించమని సవాలు చేస్తుంది. "చరిత్ర పొడవునా, ప్రపంచం పట్టించుకోని పిల్లల పట్ల క్రైస్తవులు చూపే ప్రత్యేక శ్రద్ధకు ప్రసిద్ధి చెందారు," అని జూఖీూ అధ్యక్షుడు జెడ్ మెడెఫైండ్ అన్నారు. ఈనాడు, అమెరికాలోని పెంపక సంరక్షణ నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిస్సహాయ పిల్లలు మరియు కుటుంబాలతో చేసే సేవ వరకు, ఆ ప్రాచీన నిబద్ధత కొత్తగా పుంజుకోవడాన్ని మనం చూస్తున్నాము. జూఖీూ2026లో, నిరంతరం ఇంకా ఎక్కువ చేయమని మనకు చెప్పే సంస్కృతిలో, విరుద్ధంగా అనిపించే ఒక సత్యాన్ని మనం అన్వేషిస్తాము. కొన్నిసార్లు, మెరుగైన ఫలాలకు మార్గం అంటే తక్కువ కొమ్మలు మరియు తక్కువగా పెరిగిపోయిన జీవితాలు అని అర్థం.ఈ కార్యక్రమంలో పెంపుడు సంరక్షణ నిమగ్నత, సంస్థాగత నాయకత్వం, చర్చి సమీకరణ, మరియు ఆచరణాత్మక పరిశోధన వంటి అంశాలపై 200కు పైగా వర్క్‌షాప్‌లు మరియు వ్యూహాత్మక సమావేశాలు ఉంటాయి. ప్రధాన వేదికపై ప్రసంగించే ప్రముఖ వక్తలు మరియు కళాకారులలో లెక్రే, డాక్టర్ కర్ట్ థాంప్సన్, కేథరీన్ వోల్ఫ్, కెల్లీ కాపిక్, షేన్ ఉ షేన్, మరియు మెడ్‌ఫైండ్ ఉన్నారు. జూఖీూ అనేది 300కు పైగా లాభాపేక్షలేని సంస్థలను, స్థానిక చర్చిల ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌తో అనుసంధానించే ఒక గొడుగు నెట్‌వర్క్‌గా పనిచేస్తుంది. అట్లాంటా ప్రాంతంలో పాల్గొంటున్న సంస్థలలో ఫెయిత్‌బ్రిడ్జ్ ఫాస్టర్ కేర్, విన్‌షేప్ హోమ్స్, ఈగిల్ రాంచ్, మరియు సెండ్ రిలీఫ్‌తో పాటు దాదాపు రెండు డజన్ల స్థానిక భాగస్వాములు ఉన్నారు.

FCRA సవరణ బిల్లుకు మార్పులు కోరుతున్న పౌర సమాజ వేదిక..



(సువార్త ప్రతినిధి): విదేశీ విరాళాల (నియంత్రణ) సవరణ బిల్లు, 2026ను పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీని, ధార్మిక ఆస్తులు శాశ్వతంగా తమకే చెందేలా దారితీసే నిబంధనలను తొలగించాలని, అలాగే మత సంస్థలు, మైనారిటీ విద్యా సంస్థలు మరియు బలహీన లబ్ధిదారులకు రక్షణలను బలోపేతం చేయాలని పౌర సమాజ వేదిక నట్టె కప్పోమ్ కోరింది. సెప్టెంబర్ 25న కన్వీనర్ అడ్వకేట్ సి.జె. రాజన్ మరియు కో-కన్వీనర్ అడ్వకేట్ ఎ. సంతానం ఎస్.జె. సమర్పించిన ఈ వినతిపత్రం, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఖీజ=ూ) రిజిస్ట్రేషన్ నిలిపివేత, ఆస్తుల అప్పగింత, క్రిమినల్ బాధ్యత, రికార్డుల ప్రాప్యత మరియు నియమిత అధికారుల అధికారాలకు సంబంధించిన ప్రతిపాదిత నిబంధనలపై ఆందోళనలను లేవనెత్తింది. పారదర్శకత, జవాబుదారీతనం మరియు విదేశీ విరాళాల సరైన వినియోగంతో సహా ఖీజ=ూ లక్ష్యాలకు తాము మద్దతు ఇస్తున్నామని, అయితే ప్రతిపాదిత సవరణలోని కొన్ని నిబంధనలు విదేశీ నిధుల నియంత్రణకు మించిన పరిణామాలకు దారితీయవచ్చని ఆ బృందం వాదించింది.

ప్రజలకు మంచి చేయాలన్న ప్రభుత్వ సంకల్పమే ప్రకృతిని సైతం కదిలించిందన్న రాష్ట్ర హోం శాఖామంత్రి అనిత



(సువార్త ప్రతినిధి): ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో తాగడానికి మంచినీళ్లు కూడా దొరకవేమోనన్న పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో.. రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడం చాలా ఆనందంగా ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాష్ట్రంలో ఈ భారీ వర్షాలు కురవడం యాదృచ్ఛికం కాదని ఆమె అన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పానికే ప్రకృతి కరుణించిందని ఆమె అన్నారు. ప్రకృతి సైతం ఆయన సంకల్పానికి ఆశీర్వాదం తెలుపుతుందా.. అన్నట్లుగా రాష్ట్రంలో వర్షాన్ని కురిపించదన్నారు. ఆ ఆశీర్వాదాలే నేడు గోదావరిలో నీళ్ల రూపంలో పరవళ్లు తొక్కుతోందని.. పోలవరం వైపు జలధారల రూపంలో పరుగులు తీస్తున్నాయని హోంమంత్రి వర్ణించారు. చంద్రబాబా నాయకత్వంలో పనిచెయ్యడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అనిత తెలిపారు. చంద్రబాబుకు, రాష్ట్రప్రజలకు భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి అనిత కోరుకున్నారు.

గ్రాహం స్టెయిన్స్ హత్య కేసులో దారా సింగ్ ముందస్తు

విడుదల పిటిషన్‌ను తిరస్కరించిన ఒడిశా



(సువార్త ప్రతినిధి): 1999లో మనోహర్‌పూర్ గ్రామంలో ఆస్ట్రేలియన్ మిషనరీ గ్రహం స్టెయిన్స్, అతని ఇద్దరు చిన్న కుమారులను సజీవ దహనం చేసినందుకు యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న దారా సింగ్ అలియాస్ రవీంద్ర కుమార్ పాల్‌ను విడుదల చేయడానికి తూర్పు భారత రాష్ట్రమైన ఒడిశా నిరాకరించింది. ఈ నిర్ణయం గురించి సెప్టెంబర్ 17న భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు తెలియజేయగా, దానిని సవాలు చేసేందుకు సింగ్‌కు అనుమతి లభించింది. క్రైస్తవ సంస్థలు దీనిపై స్పందించగా, వాటిలో ఒకటి ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న కారణాలను ఒక సీనియర్ జర్నలిస్ట్ ప్రశ్నించారు. జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీల కేసులను సమీక్షించి, వారు ముందుగానే జైలు నుండి విడుదల కావచ్చా లేదా అని సిఫార్సు చేసే అధికారిక కమిటీ అయిన రాష్ట్ర శిక్షా సమీక్షా బోర్డు, ఆగస్టు 31న జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో, జైలు శిక్షను తగ్గించాలన్న సింగ్ అభ్యర్థనను తిరస్కరించింది. ఆగస్టు 28 నాటి కెందుఝర్ (కియోంఝర్ అని కూడా రాస్తారు) జిల్లా యంత్రాంగం నివేదికను బోర్డు పరిగణనలోకి తీసుకుంది. ఆ నివేదిక ప్రకారం, భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం అయిన ఆగస్టు 15న, అతని ప్రతిపాదిత విడుదలకు వ్యతిరేకంగా దారా సేన అనే సంస్థకు చెందిన 200 నుండి 250 మంది ప్రజలు జిల్లా జైలు వెలుపల గుమిగూడారు మరియు "రెచ్చగొట్టే నినాదాలు" చేసినట్లు సమాచారం. ఆ నివేదికలో నిర్దిష్ట సిఫార్సులు లేవని, అది అసంపూర్ణంగా ఉందని బోర్డు పేర్కొంది. మత వర్గాల మధ్య హింస వంటి మతపరమైన అశాంతి ప్రమాదంతో సహా, సమాజంపై పడగల పరిణామాలను అది ప్రస్తావించింది. సింగ్‌పై ఉన్న మూడు హత్య కేసుల శిక్షలను కూడా బోర్డు పరిగణనలోకి తీసుకుంది. "పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ఈ దశలో అతని ముందస్తు విడుదలను సిఫార్సు చేయడానికి బోర్డు నుముఖంగా లేదు,'' అని సమావేశపు కార్యకలాపాలు చెబుతున్నాయి. సింగ్ 26 ఏళ్లకు పైగా జైలులో గడిపినట్లు సమాచారం, మరియు మంచి ప్రవర్తన కారణంగా అతని విడుదలను జైలు అధికారులు గతంలో సిఫార్సు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని సింగ్ సొంత జిల్లా అయిన ఔరయ్యాలోని అధికారులు 2026 ఫిబ్రవరిలో ఈ సిఫార్సును సమర్థించారు. ప్రజలకు చట్టపరమైన పరిష్కారాల గురించి మార్గనిర్దేశం చేసే హెల్ప్‌లైన్‌ను నడుపుతున్న న్యూఢిల్లీకి చెందిన 'యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్ (యూసీఎఫ్)' అనే సంస్థ, సెప్టెంబర్ 16 నాటి ఒక పత్రికా ప్రకటనలో ఈ నిర్ణయాన్ని స్వాగతిం చింది. ఈ ప్రకటనను 'క్రిస్టియన్ టుడే ఇండియా'తో పంచుకుంది. క్రైస్తవ క్షమాపణను ''చట్టవరమైన వరిణామాల నుండి స్వేచ్ఛతో గందరగోళపడకూడదు'' అని ఆ ప్రకటన పేర్కొంది. తన భర్త, కుమారులను చంపిన వారిని బహిరంగంగా క్షమించిన గ్లాడిస్ స్టెయిన్స్‌ను అది ప్రశంసించింది. యూసీఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మైఖేల్ విలియమ్స్ మాట్లాడుతూ: "క్షమాపణ అనేది ఒక ఆధ్యాత్మిక మరియు వ్యక్తిగత చర్య; పాప పరిహారం అనేది సమాజంపై పరిణామాలను కలిగించే ఒక చట్టపరమైన మరియు ప్రభుత్వ నిర్ణయం." అని అన్నారు. "భావజాల ప్రేరేపిత హింసను తక్కువ చేసి చూపడానికి, సాధారణీకరించడానికి లేదా ప్రోత్సహించడానికి పాప పరిహారం ఒక సాధనంగా మారకూడదు" అని ఆయన జోడించారు.

మణిపూర్‌లో తాజా హింసాకాండలో

41 నాగాల ఇళ్లు, చర్చిలు దగ్ధం



(సువార్త ప్రతినిధి): కాంగ్‌పోక్పి జిల్లాలోని మకుయి ప్రాంతంలో దాదాపు 12 గంటల పాటు జరిగిన హింసాకాండలో చర్చిలతో సహా కనీసం 41 నాగా ఇళ్లు తగలబెట్టబడ్డాయని, దీంతో నివాసితులు తమ గ్రామాలను విడిచి పారిపోవాల్సి వచ్చిందని సమాచారం. స్థానిక వర్గాల సమాచారం ప్రకారం, ఈ హింస సెప్టెంబర్ 23న మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ప్రారంభమై, సెప్టెంబర్ 24న తెల్లవారుజామున 2.30 గంటల వరకు కొనసాగింది. మకుయి చమ్రియుపుయి, మకుయి తానంబా మరియు మకుయి తెబ్రామ్ ప్రాంతాలు అత్యంత తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇక్కడ వరుసగా 17, ఎనిమిది మరియు 16 ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు సమాచారం. లంకా, కప్నింగ్‌చింగ్ మరియు తాజైకైఫున్ అనే నాగా గ్రామాలలో కూడా నిప్పుపెట్టినట్లు నివేదికలు వచ్చాయి. తొలుత తాము తమ ఇళ్లలోనే ఉండేందుకు ప్రయత్నించామని, కానీ ఇళ్లకు నిప్పు పెట్టడంతో వాటిని విడిచి వెళ్లవలసి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. నిరాశ్రయులైన కుటుంబాలు మకుయి గ్రామం మరియు ఇతర తాత్కాలిక ఆశ్రయాలకు తరలివెళ్లినట్లు సమాచారం. ప్రభావిత గ్రామాలకు సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో సీఆర్పీఎఫ్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ సిబ్బందిని మోహరించినట్లు సమాచారం రావడంతో, ఆ ప్రాంతంలోని భద్రతా ఏర్పాట్లపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ దాడులకు కుకీ మిలిటెంట్లే కారణమని స్థానిక గ్రామస్తులు ఆరోపించారు. ఈ ఆరోపణ స్వతంత్రంగా ధృవీకరించబడలేదు. సెప్టెంబర్ 24న కుకీ, నాగా వర్గాలకు చెందిన సాయుధ బృందాల మధ్య చెదురుమదురు ఘర్షణలు జరిగినట్లు కూడా నివేదికలు సూచించాయి. మృతుల సంఖ్యపై స్పష్టత లేదు. నివేదికలలో పేర్కొన్న భద్రతా వర్గాల సమాచారం ప్రకారం, దహనకాండకు సంబంధించి ఎటువంటి ప్రాణనష్టం ధృవీకరించబడలేదు. అయితే, ఆ ప్రాంతంలో పోరాటాలు కొనసాగుతున్నాయని స్థానిక కథనాలు నివేదించాయి. చర్చిలను తగలబెట్టడం వల్ల, ప్రభావిత నాగా వర్గాలకు ఇప్పటికే నష్టాలు తోడయ్యాయి. ఈ వర్గాలలో చర్చిలు ప్రార్థనా స్థలాలుగా, అలాగే సామాజిక జీవన కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి. మణిపూర్‌లో కొనసాగుతున్న జాతి ఉద్రిక్తతలు, సాయుధ ఘర్షణల వల్ల ప్రభావితమైన ప్రాంతాలలో ఒకటైన కాంగ్‌పోక్పిలో, ఈ తాజా హింస పౌరుల భద్రతపై ఆందోళనలను మళ్లీ రేకెత్తించింది. అధికారులు విధ్వంసం యొక్క పరిధిని అంచనా వేస్తుండగా, నిరాశ్రయులైన కుటుంబాలు ఇప్పుడు ఆశ్రయం, ఆహారం, ఇతర నిత్యావసర వస్తువులను సమకూర్చుకోవడం అనే తక్షణ సవాలును ఎదుర్కొంటున్నాయి.

Printer, publisher, Editer and owend by Chatla Luthar Prasanth Kumar,Publishing from 15-7, Chalapadu, Chebrole (M), Guntur-522124, Printed at Suvartha printers, Chalapadu (V"Chebrole (M),Guntur.Ap.
Editor Chatla Luthar Prasanth Kumar,E-mail news@suvaartha.com (M)888 66 123 28